News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

CK NEWS

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :274 | ఖమ్మం | గురువారం, నవంబర్ 5, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

బేతుపల్లి చెరువులో కలకలం!

- మత్స్యకారుల రక్షణకు వెళ్లి ప్రమాదంలో సిబ్బంది
- పరద ఉధృతికి కొట్టుకుపోయిన రెండు బోట్లు
- ఘటనపై సీఎం, డిప్యూటీ సీఎం ఆరా
- గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశాలు



ఖమ్మం

భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి పెద్ద చెరువు వద్ద తీవ్ర ఆందోళనకర ఘటన చోటుచేసుకుంది. చెరువులో చిక్కుకున్న మత్స్యకారులను రక్షించేందుకు వెళ్లిన రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్‌ఎఫ్), అగ్నిమాపక శాఖ సిబ్బంది ప్రమాదంలో చిక్కుకున్నారు. సహాయక చర్యల్లో భాగంగా వెళ్లిన రెండు బోట్లు చెరువు అలుగు నీటి ఉధృతికి అదుపుతప్పి కొట్టుకుపోయాయి. ఈ ఘటనలో 11 మంది సిబ్బంది గల్లంతైనట్లు తొలుత వార్తలు వెలువడ్డాయి. ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ - మిగతా9లో



మోదీని ఐదు నిమిషాల్లోనే ఎండగడతా!

- ట్రంప్ నియంత్రణలో ప్రధాని.. దేశద్రోహి అంటూ రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు
- మోదీతో ముఖాముఖి చర్చకు సవాల్.. ఏడాదిలోపే ఎన్డీయే సర్కార్ కూలుతుందని జోస్యం
- అమిత్ షాపైనా విమర్శలు.. అదానీ పోర్టులో పట్టుబడిన డ్రగ్స్ ఏమయ్యాయని ప్రశ్న

తెలంగాణ సంస్కృతికి సదర్ కిరీటం!

హైదరాబాద్ అభివృద్ధిలో కీలక పాత్ర

- దున్నరాజుల దర్పం.. సదర్ సంబురం!
- యాదవుల ఆత్మగౌరవానికి పట్టాభిషేకం!
- రాష్ట్ర పండుగగా గుర్తించాం: సీఎం రేవంత్‌రెడ్డి
- నిర్వహణకు రూ.5 కోట్ల నిధులు
- హైదరాబాద్ అభివృద్ధిలో యాదవుల పాత్ర కీలకం
- జనాభా ప్రాతిపదికన సముచిత వాటా కల్పిస్తాం



హైదరాబాద్

యాదవుల సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతకు ప్రతీకగా నిలిచే సదర్ సమ్మేళనం తెలంగాణ ప్రజలందరి ఆత్మగౌరవానికి ప్రతిబింబమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సదర్ అనేది కేవలం ఒక సామాజిక వర్గానికి సంబంధించిన వేడుక మాత్రమే కాదని, తెలంగాణ సంస్కృతి, ప్రత్యేకతను చాటిచెప్పే అద్భుతమైన కార్యక్రమమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం సదర్ ఉత్సవాలను అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించిందని, నిర్వహణ కోసం రూ.5 కోట్లు మంజూరు చేసిందని వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో శ్రీకృష్ణ - మిగతా9లో



అగ్నివీర్‌లకు కేంద్రం గుడ్‌న్యూస్..

- మరో రెండేళ్లు సైన్యంలో సేవలకు అవకాశం!
- 75 శాతం మందికి రెండో విడత సర్వీస్..
- ఆ తర్వాత రెగ్యులర్ ఫోర్స్‌లో చేరే ఛాన్స్
- నాలుగేళ్ల సేవా కాలం ఆరేళ్లకు పెంపు.. అధిక వేతనంతో అదనపు సర్వీస్
- కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయాలు.. 850 ఫాస్ట్‌ట్రాక్ కోర్టులకు ఆమోదం

కొరియాలో మళ్లీ ఖాకీ వార్!



- రేషన్ బియ్యం వాహనాన్ని అడ్డుకున్న ఒడిశా పోలీసులు
- ఏపీ ఎన్నికల్లో ఓటు వేయొద్దంటూ ఒత్తిళ్లు.. గ్రామస్థుల ఆగ్రహం
- 21 గ్రామాల్లో 5 ఎంపీటీసీ స్థానాలు.. 2,883 మంది ఓటర్లు

భూమిపైకి నాసా టెలిస్కోప్..
భారత్‌కూ ముప్పు!

- దక్షిణ భారతంలో శకలాలు పడే అవకాశం..
- భూవాతావరణంలోకి ప్రవేశించనున్న 'స్విఫ్ట్' అబ్జర్వేటరీ
- ప్రమాదం చాలా తక్కువేనని నాసా అంచనా
- 22 ఏళ్ల అంతరిక్ష సేవలకు ముగింపు





రూ.600కే 1,000 కి.మీ. ఈవీ ప్రయాణం!

- రాత్రి విద్యుత్ యూనిట్ రూ.3కు ఇవ్వాలని గడ్కరీ ప్రతిపాదన
- పగటిపూట రూ.5గా నిర్ణయించాలని సూచన
- పెట్రోల్, డీజిల్‌తో పోలిస్తే భారీగా తగ్గనున్న ఖర్చు

రేవంత్ ఈఎంఐ సీఎం

- కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని విమర్శలు
- ఢిల్లీ నాయకత్వానికి రాష్ట్ర నేతల దాసోహం
- మియాపూర్ భూములు అమ్మొద్దని డిమాండ్
- అమిత్ షా పర్యటనతో తెలంగాణకు ఒరిగిందేమిటి?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్

తెలంగాణ ప్రయోజనాలను కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తమ రాజకీయ అవసరాల కోసం పణంగా పెడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఢిల్లీ నాయకత్వం ముందు రాష్ట్రానికి చెందిన నాయకులు తలవంచుతున్నారని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ అయితే.. బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ రెండు పార్టీలను మరోసారి నమ్మితే రాష్ట్ర పనరులు ఢిల్లీ లేదా గుజరాత్ చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. జాతీయ పార్టీల నాయకత్వాల ముందు తెలంగాణ నేతలు వ్యవహరిస్తున్న - మిగతా9లో

పేదల సొంతింటి కలకు మరో అడుగు!

- మరో 4 నగరాల్లో ఇందిరమ్మ టవర్లు!
- నిజామాబాద్, వరంగల్, నల్గొండ, కరీంనగర్‌లో నిర్మాణం
- జీ+5 అంతస్తుల్లో పేదలకు నివాసాలు
- దీపావళిలోపే నోటిఫికేషన్లు: మంత్రి పొంగులేటి



మేడ్చల్

రాష్ట్రంలో మరో నాలుగు నగరాల్లో జీం5 అంతస్తులతో ఇందిరమ్మ టవర్లు నిర్మించనున్నట్లు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. నిజామాబాద్, వరంగల్, నల్గొండ, కరీంనగర్ నగరాల్లో ఈ టవర్ల నిర్మాణానికి దీపావళిలోపే నోటిఫికేషన్లు జారీ చేస్తామని తెలిపారు. హైదరాబాద్ తరహాలో అల్పాదాయ వర్గాల కుటుంబాలకు అందుబాటులో ఉండేలా వీటిని నిర్మించనున్నట్లు వివరించారు. మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఛార్జి మంత్రి శ్రీధర్‌బాబు సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, గృహ నిర్మాణ శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మరో నాలుగు నగరాల్లో ఇందిరమ్మ టవర్ల - మిగతా9లో



సీఈసీ, ఈసీలకు జీవితకాల రక్షణపై సుప్రీం ప్రశ్నలు!

- 2023 చట్టంలోని సెక్షన్ 16పై కేంద్రానికి నోటీసులు
- ఎన్నికల కమిషనర్లకు సంపూర్ణ మినహాయింపు సమంజసమేనా?
- సదుద్దేశంతో చేసిన పనులకే రక్షణ ఉండాలన్న పిటిషనర్
- ఎస్ఐఆర్ వివాదం, జ్ఞానేశ్ కుమార్ వ్యవహారాల ప్రస్తావన

పాత విద్యాసంస్థలకు ఫైర్ ఎన్‌వోసీ ఊరట!

- పాత స్కూళ్లు, కాలేజీలకు అగ్నిమాపక శాఖ గుడ్‌న్యూస్
- ఫైర్ సేఫ్టీ నిబంధనల్లో కీలక సడలింపులు
- అదనపు స్థలం, రెండో మెట్ల నిబంధనలకు మినహాయింపు

రేవంత్ 'ఈఎంఐ సీఎం'

-మొదటిపేజీ తరువాయి

తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే పదవులు, రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపడ్డారు.

'ఈఎంఐ ముఖ్యమంత్రి'

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేయడంపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. వారానికి రెండుసార్లు ఢిల్లీకి వెళ్తున్నారని, రాష్ట్ర ప్రయోజనాల కంటే తన రాజకీయ భవిష్యత్తు, పదవిని కాపాడుకోవడంపైనే దృష్టి పెట్టారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే రేవంత్‌రెడ్డిని 'ఈఎంఐ ముఖ్యమంత్రి'గా అభివర్ణించారు. ప్రియాంక గాంధీ పర్యటన సందర్భంగా ఆమె భద్రతా సిబ్బంది ముఖ్యమంత్రిని పక్కకు నెట్టినట్లు ఆరోపిస్తూ.. రాష్ట్ర ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీలో దక్కుతున్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు.

బీజేపీ నేతలపై విమర్శలు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటనను ప్రస్తావిస్తూ కేటీఆర్ బీజేపీ నేతలపై విమర్శలు చేశారు. అమిత్ షా పర్యటనతో తెలంగాణకు ఏం ప్రయోజనం కలిగిందని ప్రశ్నించారు. రాష్ట్రానికి ఒక్క మెట్రో ప్రాజెక్టు, జాతీయ ప్రాజెక్టు లేదా కీలక విద్యాసంస్థనైనా మంజూరు చేయించారా అని నిలదీశారు. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ రాష్ట్ర ప్రజల గౌరవాన్ని కాపాడాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అమిత్ షా కాళ్లకు నమస్కరించడంపైనా అభ్యంతరం వ్యక్తం చేశారు.



మియాపూర్ భూములు అమ్మొద్దు

హైదరాబాద్‌లోని మియాపూర్ ప్రాంతంలో ఉన్న 550 ఎకరాల ప్రభుత్వ భూములను విక్రయించాలన్న ప్రభుత్వ ఆలోచనను కేటీఆర్ తప్పుబట్టారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే భూముల విక్రయంపై ప్రభుత్వం తొందరపడుతోందని విమర్శించారు. ఆ భూములను అమ్మకుండా తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్లు, పాఠశాలలు, కళాశాలలు, పార్కుల నిర్మాణానికి కూడా భూమిని వినియోగించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 250 గజాల స్థలం హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని సవాల్ విసిరారు.

హెచ్ఐఎల్‌టీ విధానంపైనా అభ్యంతరం

హైదరాబాద్‌లోని 21 పారిశ్రామికవాడల్లో దాదాపు 10 వేల ఎకరాల భూములను వాణిజ్య అవసరాలకు మళ్లించే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. పరిశ్రమల స్థాపన కోసం రాయితీ ధరలకు కేటాయించిన భూముల్లో పరిశ్రమలు మూతపడితే వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను విక్రయించడం కంటే నగరానికి అవసరమైన పార్కులు, నీటి ట్యాంకులు, బస్ డిపోలు, ఇతర ప్రజా సదుపాయాల కోసం వినియోగించాలని సూచించారు.

రైతులు, సాగునీటిపైనా ఆరోపణలు

రాష్ట్రంలో సాగునీరు, విద్యుత్ సరఫరా పరిస్థితులపైనా కేటీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రాజెక్టులను నిర్మించామని గుర్తుచేశారు. గోదావరి, కృష్ణా జలాలను సమర్థంగా వినియోగించడంలో ప్రస్తుత ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని గతంలో గణనీయంగా పెంచామని, ప్రస్తుతం సరఫరాలో విశ్వసనీయత కొరవడిందని విమర్శించారు.

బీఆర్ఎస్ నాయకత్వంలోనే రాష్ట్ర ప్రయోజనాలు

కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మరోసారి అవకాశం ఇస్తే తెలంగాణ వనరులు, ఆస్తులకు నష్టం వాటిల్లుతుందని కేటీఆర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవాలంటే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి, ఆత్మగౌరవం కాపాడబడతాయని పేర్కొన్నారు.

తెలంగాణ సంస్కృతికి సదర్ కిరీటం!

-మొదటిపేజీ తరువాయి

సదర్ సమ్మేళనం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

దున్నరాజుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సదర్ వేడుకలు ఎన్టీఆర్ స్టేడియంలో సందడి నింపాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి యాదవులు పెద్ద సంఖ్యలో తరలిపచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన దున్నరాజుల ప్రదర్శనలు, వాటి విన్యాసాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. సంప్రదాయ వాయిద్యాలు, డప్పు చప్పుళ్లు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది. యాదవ సమాజ చరిత్ర, పశు సంపద ప్రాధాన్యం, సామాజిక ఐక్యతను చాటేలా కార్యక్రమాలు నిర్వహించారు.

రాష్ట్ర పండుగగా గుర్తింపు

సదర్ సమ్మేళనానికి హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి యాదవ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రీ సదర్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించాలనే ఆలోచన చేయలేదని, యాదవుల విజ్ఞప్తి మేరకు తమ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. వేడుకల నిర్వహణకు రూ.5 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తన చుట్టూ ఎప్పుడూ యాదవ సోదరులు ఉంటారని, వారి సంస్కృతి, సంప్రదాయాలంటే తనకు ఎంతో గౌరవమని అన్నారు. సదర్ వేడుకలకు హాజరయ్యేందుకు మంత్రివర్గ సమావేశాన్ని కూడా వాయిదా వేసుకున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సమాజం పాత్ర ఎంతో కీలకమని ముఖ్యమంత్రి కొనియాడారు. గోల్కొండ కోటకు గతంలో 'గొల్లకొండ' అనే పేరు ఉండేదని గుర్తుచేశారు. కాకతీయుల కాలం నుంచి ఈ ప్రాంత చరిత్రలో యాదవుల పాత్ర ఉందని పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి, విద్య, వ్యాపారాల కోసం హైదరాబాద్‌కు వచ్చిన ప్రజలను యాదవులు ఆదరించి అక్కున చేర్చుకున్నారని ప్రశంసించారు. నగరంలో అన్ని ప్రాంతాలు, వర్గాలకు చెందిన ప్రజలు శాంతియుతంగా, సోదరభావంతో జీవిస్తున్నారని తెలిపారు.



యాదవులకు సముచిత ప్రాధాన్యం

తమ ప్రభుత్వం యాదవ సామాజిక వర్గానికి రాజకీయంగా, సామాజికంగా తగిన ప్రాధాన్యం కల్పిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. అనిల్‌కుమార్ యాదవ్‌కు రాజ్యసభ సభ్యుడిగా, నవీన్ యాదవ్‌కు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించామని, ఈశ్వరమ్మ యాదవ్‌ను యాదగిరిగుట్ట దేవస్థానం పాలకమండలిలో నియమించామని గుర్తుచేశారు. రాష్ట్రంలో శాస్త్రీయంగా కులగణన నిర్వహించామని, జనాభా ప్రాతిపదికన యాదవులకు దక్కాల్సిన వాటా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. యాదగిరిగుట్ట గోశాలలో గోవుల సంరక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పశుసంపదే బలం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి పశుసంపద ఎంతో కీలకమని అన్నారు. పశు సంపద అభివృద్ధి చెందితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని వివరించారు. సదర్ ఉత్సవాల ద్వారా యాదవుల సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి పరిచయం కావడంతోపాటు ఆర్థిక రంగంలోనూ వారు మరింత భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

సామాజిక న్యాయం కోసం పోరాదాలి

బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ మాట్లాడుతూ యాదవ సమాజం దేశవ్యాప్తంగా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎలాంటి పరిస్థితుల్లోనైనా పోరాడతామని స్పష్టం చేశారు. దేశంలో మరెక్కడా లేని విధంగా హైదరాబాద్‌లో సదర్ వేడుకలు ఘనంగా నిర్వహించడం ప్రత్యేకమని ఉత్తరప్రదేశ్ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ పేర్కొన్నారు. బలహీన వర్గాల ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

విద్యతోనే అభ్యున్నతి

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సదర్ పండుగ హైదరాబాద్ నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందన్నారు. యాదవులు సామాజికంగా, విద్యాపరంగా మరింత ఎదగాలని, పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడానికి విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సదర్ వేడుకలు సంప్రదాయాలు, సంస్కృతి, ఆత్మీయతకు ప్రతీకలని అన్నారు. ఎలాంటి సవాళ్లు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

సంప్రదాయాల పరిరక్షణకు కృషి

మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ అంతరించిపోతున్న ఆచారాలు, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడమే సదర్ సమ్మేళనం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సదర్ సమ్మేళనం యాదవుల ఐక్యతకు చిహ్నమని, మహాభారత కాలం నుంచి దేశ చరిత్రలో యాదవుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఒకప్పుడు హైదరాబాద్‌కే పరిమితమైన ఈ వేడుకలు ఇతర ప్రాంతాలకు విస్తరించడం సంతోషకరమన్నారు. యాదవులంతా సంఘటితంగా ఉండి సామాజిక, రాజకీయ రంగాల్లో మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఉత్తరప్రదేశ్ ఎంపీ ధర్మేంద్ర యాదవ్, బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, ప్రజాప్రతినిధులు, యాదవ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో యాదవులు పాల్గొన్నారు.

బేతుపల్లి చెరువులో కలకలం!

-మొదటిపేజీ తరువాయి

సీఎం భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించి అధికారులను అప్రమత్తం చేశారు.

మత్స్యకారుల కోసం రెస్క్యూ

బేతుపల్లి పెద్ద చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లిన మత్స్యకారులు వరద ఉధృతికి నీటిలో చిక్కుకుపోయారు. చెరువు అలుగు భారీగా ప్రవహిస్తుండటంతో వారిని బయటకు తీసుకురావడం కష్టంగా మారింది. సమాచారం అందుకున్న అధికారులు అగ్నిమాపక, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. తొలుత ముగ్గురు మత్స్యకారులను రెస్క్యూ సిబ్బంది సురక్షితంగా ఒడ్డుకు చేర్చినట్లు సమాచారం.

రెండు బోట్లు గల్లంతు

మిగిలిన మత్స్యకారులను రక్షించేందుకు సిబ్బంది రెండు బోట్లలో మరోసారి చెరువులోకి వెళ్లారు. ఈ సమయంలో అలుగు నుంచి వస్తున్న వరద ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో బోట్లు అదుపుతప్పి కొట్టుకుపోయాయి. వాటిలో ఉన్న సిబ్బంది నీటి ప్రవాహంలో చిక్కుకున్నారు. తొలుత 11 మంది ఎన్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది గల్లంతైనట్లు పలు వార్తా కథనాలు వెల్లడించాయి. కొన్ని కథనాల్లో ఈ సంఖ్య 10గా పేర్కొనడంతో సిబ్బంది సంఖ్యపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

ఎన్‌డీఆర్ఎఫ్ బృందాల రంగప్రవేశం

ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి, పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. భద్రాచలం నుంచి జాతీయ విపత్తు స్పందన



దళం (ఎన్‌డీఆర్ఎఫ్) బృందాలను రప్పించారు. అదనపు బోట్లు, గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. వరద ప్రవాహం అధికంగా ఉండటంతో సహాయక చర్యలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. డ్రోన్లు, ఇతర రక్షణ పరికరాల సాయంతో సిబ్బంది ఆచూకీ గుర్తించేందుకు ప్రయత్నాలు చేపట్టారు.

సీఎం రేవంత్ ఆరా

బేతుపల్లి చెరువు ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదంలో చిక్కుకున్న ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఖమ్మం జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. సహాయక చర్యల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుకు ఆదేశాలు జారీ చేశారు.

భట్టి విక్రమార్క ఆదేశాలు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా ఘటనపై ఆరా తీశారు. గల్లంతైన సిబ్బంది ఆచూకీ తెలుసుకునేందుకు సహాయక చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అవసరమైన బోట్లు, రక్షణ పరికరాలు, ఇతర సహాయక సామగ్రిని అందుబాటులో ఉంచాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సిబ్బందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చడమే ప్రాధాన్యంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

పొంగులేటి, తుమ్మల సమీక్ష

మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కూడా ఘటనపై స్పందించారు. జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. గల్లంతైన సిబ్బందిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సూచించారు. సహాయక చర్యల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులకు ఆదేశించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా అధికారులతో మాట్లాడి ఎన్‌డీఆర్ఎఫ్ సహకారం అందేలా చర్యలు చేపట్టారు.

సిబ్బంది ఆచూకీపై ఉత్కంఠ

మత్స్యకారుల ప్రాణాలు కాపాడేందుకు వెళ్లిన రెస్క్యూ సిబ్బందే ప్రమాదంలో చిక్కుకోవడంతో వారి కుటుంబ సభ్యులు, స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అందుబాటులోకి వచ్చిన తదుపరి సమాచారం ప్రకారం గల్లంతైన సిబ్బందిని చెరువు సమీపంలో సురక్షితంగా గుర్తించినట్లు, వారిని ఒడ్డుకు తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు ఒక వార్తా కథనం పేర్కొంది. అయితే అందరూ సురక్షితంగా ఒడ్డుకు చేరినట్లు అధికారిక నిర్ధారణ అందుబాటులో ల.

పేదల సొంతింటి కలకు మరో అడుగు!

-మొదటిపేజీ తరువాయి

నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పొంగులేటి వెల్లడించారు.

2.21 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు

ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లను కేటాయించగా, ఇప్పటివరకు 2,21,500 ఇళ్లలో గృహప్రవేశాలు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. ఈ ఇళ్లలో దీపావళి సందర్భంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

రూ.22,500 కోట్ల విడుదల

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఆశించిన స్థాయిలో లేకపోయినప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని పొంగులేటి పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ పథకం కోసం రూ.22,500 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. మరో లక్షా 90 వేల ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో కొనసాగుతోందని తెలిపారు.

రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు

ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో మరో రెండున్నర లక్షల ఇళ్లను కేటాయించినట్లు మంత్రి వివరించారు. అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో లక్ష ఎల్ఐజీ ఫ్లాట్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

పాత విద్యాసంస్థలకు ఫైర్ ఎన్‌వోసీ ఊరట!

హైదరాబాద్: తెలంగాణలోని పాత పాఠశాలలు, కళాశాలలకు అగ్నిమాపక శాఖ ఊరటనిచ్చింది. ఫైర్ ఆక్యుపెన్సీ ఎన్‌వోసీ జారీకి సంబంధించిన నిబంధనలను సడలిస్తూ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఫైర్ సర్వీసెస్ డీజీ విక్రమ్ సింగ్ మాన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పాత భవనాల్లో అదనపు ఖాళీ స్థలాలు, రెండో మెట్ల ఏర్పాటు వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విద్యాసంస్థలకు కొంత వెసులుబాటు కలగనుంది.

అదనపు స్థలం నిబంధనకు సడలింపు

ఇప్పటికే భవనాల చుట్టూ అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాన్నే పరిగణనలోకి తీసుకోనున్నారు. అదనంగా ఖాళీ స్థలాన్ని ఏర్పాటు చేయాలన్న తప్పనిసరి నిబంధనను సడలించారు. సెట్‌బ్యాక్‌లు తక్కువగా ఉన్న భవనాల్లో ప్రత్యామ్నాయంగా వాటర్ కర్టెన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నాలుగు వైపుల నుంచి అగ్నిమాపక నీటిని అందించేలా ఫైర్ బ్రిగేడ్ ఇన్‌లెట్ ఏర్పాటు చేయడం తప్పనిసరి చేశారు.

భద్రతా ఏర్పాట్లు తప్పనిసరి

భవనం ఎత్తు, నిర్మాణ స్వరూపాన్ని బట్టి అవసరమైన అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేయాలి. ల్యాబ్‌లు, సర్వర్ గదుల్లో అవసరాన్ని బట్టి మాడ్యులర్ స్ప్రింక్లర్లు, ఫైర్ అలారాలు, హోస్ రీల్స్, డౌన్‌కమర్లు, నీటి నిల్వ ట్యాంకులు, పంపులు ఏర్పాటు చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. మెట్లు, కారిడార్లు, అత్యవసర బయటకు వెళ్లే మార్గాల్లో ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని స్పష్టం చేశారు. అత్యవసర లైటింగ్, ఎగ్జిట్ సూచికలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

రెండు నెలల ముందే దరఖాస్తు

అగ్నిప్రమాదాల సమయంలో వ్యవహరించాల్సిన తీరుపై సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పాఠశాల భద్రతా కమిటీలు, ఫైర్ సేఫ్టీ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్వీయ ధ్రువీకరణ విధానం యథాతథంగా కొనసాగనుంది. ఫైర్ ఆక్యుపెన్సీ ఎన్‌వోసీ మూడేళ్లపాటు చెల్లుబాటు అవుతుంది. గడువు ముగియడానికి రెండు నెలల ముందుగానే రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

ఈ నెల 10 నుంచి అమల్లోకి

ఫైర్ సర్వీసెస్ డీజీ ప్రకటించిన కొత్త మార్గదర్శకాలు 2026 నవంబర్ 10 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే ఉన్న విద్యాసంస్థల ఎన్‌వోసీ దరఖాస్తులకు ఈ నిబంధనలు వర్తిస్తాయని అగ్నిమాపక శాఖ స్పష్టం చేసింది. పాత భవనాల వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటూనే విద్యార్థులు, సిబ్బంది భద్రతకు అవసరమైన చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించింది.

హైదరాబాద్ వాసులకు గుడ్ న్యూస్

సమ్మె విరమించిన వాటర్ ట్యాంకర్ల యజమానులు

హైదరాబాద్‌లో నీటి ట్యాంకర్ల యజమానులు సమ్మె విరమించారు. తక్షణమే నీటి సరఫరా పునరుద్ధరణకు అంగీకరించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు ఆ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ నేతృత్వంలో ప్రతినిధులు హైడ్రా కార్యాలయంలో కమిషనర్ ఏవీ రంగనాథ్‌తో పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. క్షేత్రస్థాయిలో వాటర్ ట్యాంకర్ల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రస్తావనకు వచ్చాయి. కమిషనర్ సూచనల మేరకు సమ్మె విరమణ చేయాలని నిర్ణయించారు. ఔటర్ రింగు రోడ్డు అవతల నుంచి నీటిని తోడి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు యజమానులు అంగీకరించారు. దీంతో గత రెండు రోజులుగా సాగుతున్న సమ్మె ముగిసినట్లైంది. తక్షణమే నీటి ట్యాంకర్ల సరఫరాలు పునరుద్ధరించాలని నిర్ణయించింది. సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందిన అనంతరం గ్రాపతీఱ ఖతీఖిఱ =వస్త్రఱశీఱ - గ్రాఖ=ఱు ప్రాంతం నుంచే బోరు నీటిని సేకరించి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు సంఘం సభ్యులు అంగీకరించారు. ఇకపై తమ ట్యాంకర్ వ్యాపార కార్యకలాపాలన్నీ గ్రాఖ=ఱు ప్రాంతం నుంచే నిర్వహిస్తామని వాటర్ ట్యాంకర్ల యజమానులు తెలిపారు.

బోర్ల నుంచి నీరు సేకరణ

హైదరాబాద్ నగరం అత్యంత జనసాంద్రత కలిగిన ప్రాంతం కావడంతోపాటు ఎల్‌నినో ప్రభావం, తగినంత వర్షపాతం లేకపోవడం వంటి కారణాలతో భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోయాయి. ఈ పరిస్థితుల్లో నగరంలోని జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వాణిజ్య అవసరాల కోసం పెద్ద ఎత్తున భూగర్భ జలాలు తోడటం వల్ల స్థానిక నివాసితుల గృహ అవసరాలకు వినియోగించే బోర్లు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. మాదాపూర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, అమీర్‌పేట, అశోక్‌నగర్ వంటి ప్రాంతాల్లో నీటికి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ట్యాంకర్ల నిర్వాహకులు రవాణా దూరం, ఇంధన ఖర్చులు తగ్గించుకునేందుకు ఆయా ప్రాంతాలకు సమీపంలోని బోర్ల నుంచి నీటిని సేకరిస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలాలపై తీవ్ర ఒత్తిడి ఏర్పడుతోంది.

భూగర్భ జలాలపై మరింత ప్రభావం

సాధారణంగా గృహ అవసరాల కోసం వేసే బోర్లు 100 నుంచి 300 అడుగుల లోతు వరకు ఉంటుండగా, వాణిజ్య అవసరాల కోసం కొందరు 1,000 నుంచి 1,500 అడుగులు లేదా అంతకంటే ఎక్కువ లోతులో బోర్లు వేసి అధిక సామర్థ్యం కలిగిన మోటార్లతో నీటిని తోడుతున్నారు. ఫలితంగా భూగర్భ జలాలపై మరింత ప్రభావం పడుతోందని నీటి ట్యాంకర్ల యజమానులు వివరించారు. నగరంలో జనసాంద్రత అధికంగా ఉన్న నీటి డిమాండ్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెద్ద ఎత్తున వాణిజ్య అవసరాలకు వినియోగించకుండా నియంత్రించేందుకు వాటర్ బోర్డు, రెవెన్యూ, పోలీసు తదితర శాఖలతో కలిసి హైడ్రా సమన్వయంతో పని చేసిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు.

ఆ బోర్లను గుర్తించి తొలగించే చర్యలు

హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో స్థానికుల నిరసనలు, ఫిర్యాదుల నేపథ్యంలో ఈ సమస్యపై పలు కాలనీల సంక్షేమ సంఘాలు, ప్రజల నుంచి హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. తెల్లాపూర్ ప్రాంతంలో వాణిజ్య అవసరాల కోసం నీరు తోడటాన్ని నిలిపివేయాలని రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. సూరారం, జీడిమెట్ల ప్రాంతాల ప్రజలు తమ ఇళ్లలోని బోర్లలో నీరు అడుగంటిపోతోందని హైడ్రా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేశారు. ప్రజల ఫిర్యాదులపై స్పందించిన హైడ్రా రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, భూగర్భ జలాల శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టింది. చెరువుల నుంచి వాణిజ్య అవసరాల కోసం నీటిని తోడుతున్న బోర్లను గుర్తించి తొలగించే చర్యలు కూడా చేపట్టింది. అదే సమయంలో వాణిజ్య సంస్థలకు నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటూ, ప్రజల గృహ అవసరాలకు నీటి లభ్యతను కాపాడేందుకు కృషి చేయనుందని రంగనాథ్ భరోసా ఇచ్చారు.

మూడు కోట్ల మంది చొరబాటుదారులెక్కడ అమిత్ షా ఆధారాలు బయటపెట్టాలి

- 12 ఏళ్ల కేంద్ర పాలనలో చొరబాట్లను అరికట్టలేకపోయారా? రాష్ట్రాల వారీగా లెక్కలు వెల్లడించాలి
- ఓటరు జాబితాలో పేరు లేకుంటే విదేశీయులుగా ముద్ర వేస్తారా?
- బోథ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి



సికె.న్యూస్.బోథ్: హైదరాబాద్ వేదికగా మూడు కోట్ల మంది బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఉన్నారంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ప్రకటనకు ఆధారాలు వెల్లడించాలని బోథ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి డిమాండ్ చేశారు. 12 ఏళ్లకు పైగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చొరబాట్లను ఎందుకు అరికట్టలేకపోయిందని ప్రశ్నించారు. రాష్ట్రాల వారీగా గణాంకాలు, గుర్తించిన వారి వివరాలు, తీసుకున్న చర్యలను ప్రజల ముందుంచాలని అన్నారు.ఓటరు జాబితాలో పేర్లు లేకపోవడానికి అనేక కారణాలు ఉంటాయని, వారందరినీ విదేశీయులుగా చిత్రీకరించడం సరికాదన్నారు. దేశ భద్రత పేరుతో ప్రజల్లో భయాందోళనలు సృష్టించకుండా, ఆరోపణలకు ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు.దేశ భద్రతకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, అక్రమ చొరబాట్లను అరికట్టడంతో పాటు భారత పౌరుల ఓటు హక్కును కాపాడటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి స్పష్టం చేశారు.

నాగులవంచ గ్రామపంచాయతీలో ఇంటి పన్నుల వసూళ్లు ప్రారంభం.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :నాగులవంచ గ్రామపంచాయతీ పరిధిలో నేటి నుంచి ఇంటి పన్నుల వసూళ్ల కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామపంచాయతీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇంటి పన్నులను వసూలు చేస్తున్నారు. గ్రామ ప్రజలు నిర్దీత సమయంలో ఇంటి పన్నులు చెల్లించి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని అధికారులు కోరారు.

రంగాపురం గ్రామంలో వరుస దొంగతనాలు...!

- మొన్న రెండు ఇళ్లలో చోరీ...!
- నిన్న రాత్రి తొమ్మిది ఇళ్లలో దొంగల హల్‌చల్..!
- రంగంలోకి దిగిన పోలీసులు...
- గ్రామంలో దొంగతనాల కలకలం..





పెబ్బేరు నవంబర్04 (సి కే న్యూస్)వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో దొంగలు హల్‌చల్ సృష్టించారు. గ్రామంలోని సుమారు తొమ్మిది ఇళ్లలో దొంగలు చొరబడి వస్తువులను చిందరవందర చేసినట్లు సమాచారం. అయితే చిన్నచిన్న వస్తువులు మినహా పెద్ద మొత్తంలో నగదు, విలువైన వస్తువులు చోరీకి గురైనట్లు ప్రాథమికంగా తెలియరాలేదు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న సీఐ ఓడీ రమేష్, పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ గ్రామానికి చేరుకుని క్లూస్ టీమ్‌తో కలిసి చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించారు. దొంగతనాలకు సంబంధించిన ఆధారాలను సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఒకేసారి తొమ్మిది ఇళ్లలో దొంగలు ప్రవేశించడంతో గ్రామ ప్రజల్లో ఆందోళన నెలకొంది.ఈ సందర్భంగా సీఐ ఓడీ రమేష్, ఎస్ఐ వెంకటేష్ గౌడ్ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, విలువైన వస్తువులు, నగదును భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఇంత జరుగుతున్నా పట్టించుకునేది ఎవరు..?

గ్రామంలో తొమ్మిది ఇళ్లలో దొంగలు చొరబడి ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నప్పటికీ గ్రామ సర్పంచ్ నుంచి ఎలాంటి స్పందన లేదంటూ స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామ ప్రజల భద్రత, రక్షణ విషయంలో గ్రామ నాయకత్వం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా గ్రామంలో భద్రతా చర్యలు చేపట్టి, రాత్రివేళల్లో నిఘా పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠా గుట్టురట్టు

- పది తులాల బంగారు ఆభరణాలు, కారు, ఆటో, సెల్ ఫోన్లు స్వాధీనం
- ముగ్గురు మహిళలు సహా 8 మంది నిందితుల అరెస్ట్
- తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్‌గడ్, కర్ణాటక రాష్ట్రాలలో దొంగతనాలు.
- వృద్ధ మహిళలు, ఒంటరి మహిళలే టార్గెట్
- ఆదిలాబాద్, నిర్మల్ పట్టణాల్లో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడిన ముఠా
- శ్రీరామ నవమి వేడుకల్లోనూ పట్టణంలో మహిళల మెడలోని బంగారు గొలుసుల చోరీ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :వృద్ధ మహిళలు ఒంటరి మహిళలను టార్గెట్గా చేసుకొని పలు రాష్ట్రాలలో మరియు ఆదిలాబాద్ జిల్లాలో మహిళల మెడలోని బంగారు గొలుసులను చాకచక్యంగా దొంగిలిస్తూ ప్రజలను మోసగిస్తున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను ఆదిలాబాద్ జిల్లా పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠాలో ముగ్గురు మహిళలు, ఐదుగురు పురుషులు కలిపి మొత్తం 8 మంది నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి దొంగతనాలకు ఉపయోగించిన కారు, ఆటో, బంగారు ఆభరణాలు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ బుధవారం ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో వివరాలను వెల్లడించారు. వివరాలలోమహారాష్ట్రలోని వార్ధా ప్రాంతానికి చెందిన నిందితులు ఒక ముఠాగా ఏర్పడి మహారాష్ట్రతో పాటు తెలంగాణ, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. నిందితులు కారు, ఆటోలో ప్రయాణిస్తూ పట్టణాలకు చేరుకొని, ఒంటరిగా వెళ్తున్న వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకునేవారు. ఆటోలో మహిళలను ఎక్కించుకొని, మాటలతో నమ్మించి, పక్కనే కూర్చున్న మహిళా నిందితురాలు వాంతులు చేసుకుంటున్నట్లు నటిస్తూ బాధితురాలి దృష్టిని మళ్లించేది. అదే సమయంలో మరో మహిళ బాధితురాలి మెడలోని బంగారు గొలుసును నోటితో కొరికి తెంపి దొంగిలించేది. అనంతరం బాధితురాలిని దింపేసి అక్కడి నుంచి పరారయ్యేవారు. మహిళలు నకిలీ నంబర్ తో ఉన్న ఆటోలో దొంగతనం చేసి కొద్ది దూరం ప్రయాణించి, కారులో బదిలీ అయి కారులో ఉన్న మగవారితో ఆటోను తోలుతూ వీరు పాల్పడుతున్న మోసం విధానం.దొంగిలించిన బంగారు ఆభరణాలను కరిగించి ముక్కలుగా చేసి, అవసరమైనప్పుడు కొద్దికొద్దిగా విక్రయిస్తూ వచ్చిన డబ్బులతో జల్సాలకు పాల్పడేవారు.వారం రోజుల క్రితం ఆదిలాబాద్ పట్టణంలో ఒక మహిళను ఆటోలో ఎక్కించుకొని ఆమె మెడలోని బంగారు గొలుసును దొంగిలించి పరారయ్యారు. 2025 శ్రీరామ నవమి సందర్భంగా ఆదిలాబాద్‌లో జరిగిన వేడుకల్లో భోజనాల సమయంలో మహిళల మెడలోని బంగారు గొలుసులను దొంగిలించారు. అదేవిధంగా జాతీయ రహదారి పక్కన ఉన్న రామాలయంలో భోజనాలు జరుగుతున్న సమయంలో కూడా మహిళల మెడలోని బంగారు గొలుసులను దొంగిలించారు.తేదీ 31.10.2026న నిర్మల్ పట్టణంలో ఇద్దరు మహిళల మెడలోని బంగారు గొలుసులను దొంగిలించి, వాటిని ముఠాలోని ఇద్దరు సభ్యులకు భద్రపరచడానికి ఇచ్చారు. మరిన్ని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడేందుకు ఆదిలాబాద్‌కు వస్తున్న సమయంలో పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన నిందితులను పోలీసులు పట్టుకొని విచారించగా, పై నేరాలకు పాల్పడినట్లు వెల్లడించారు.

నిందితులపై ఆదిలాబాద్ నిర్మల్ జిల్లాలలో ఆరు కేసులు నమోదైనట్లు అదేవిధంగా, మహారాష్ట్ర చత్తీస్‌గడ్ కర్ణాటక రాష్ట్రాలలో పలు నేరాలలో పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు.

నిందితుల వివరాలు:

1. విశాల్ సావంత్ పాత్రే (44), వార్ధా, మహారాష్ట్ర.
2. అల్లా రహీమ్ (22), వార్ధా, మహారాష్ట్ర.
3. సంజయ్ ఏ ఎల్.బి. సయ్యద్ (38), వార్ధా, మహారాష్ట్ర.
4. లొండే విశ్వదీప్ (40), వార్ధా, మహారాష్ట్ర.
5. షైక్ ఫెరోజ్ (45), వార్ధా, మహారాష్ట్ర.
6. రంజిత పాత్రే (46), వార్ధా, మహారాష్ట్ర.
7. లక్ష్మీ అజిత్ బోకర్ (30), వార్ధా, మహారాష్ట్ర.
8. నాడే నిషా (25), వార్ధా, మహారాష్ట్ర.

స్వాధీనం చేసుకున్న వస్తువులు:

(పది తులాల బంగారం స్వాధీనం.)

1. ఒక బంగారు గొలుసు -- 20 గ్రాములు.
2. రెండు బంగారు ముక్కలు -- ఒక్కొక్కటి సుమారు 10 గ్రాములు.
3. రెండు చిన్న బంగారు ముక్కలు -- 7 గ్రాములు, 3 గ్రాములు.
4. నిర్మల్‌లో దొంగిలించిన రెండు బంగారు గొలుసులు -- 25.900 గ్రాములు, 26.500 గ్రాములు.
5. దొంగతనాలకు ఉపయోగించిన ఒక డస్టన్ కారు -- వీఎ-43-ూా=-9529.
6. ఒక బజాజ్ ఆటో -- వీఎ-49-జు-2645.
7. ఆటోలో అదనంగా ఉంచిన మరో నంబర్ ప్లేట్ -- వీఎ-32-దీ-8261.
8. ఐదు సెల్ ఫోన్లు.

మహిళల భద్రతకు భంగం కలిగించే చైన్ స్నాచింగ్‌లపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు.ఒంటరి మహిళలు ఉచితంగా లిఫ్ట్ ఇస్తామంటూ ఆటోలో ఎక్కించుకునే ప్రయత్నం చేసిన వారి పట్ల అప్రమత్తతో వ్యవహరించాలని అలాంటి వారిని నమ్మవద్దని సూచించారు, ప్రజల భద్రతకు, నేరాల నియంత్రణకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోంది. కేసు చేతనలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులను ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై ఎన్ నాగనాథ్, సిబ్బంది రమేష్, రుక్మారెడ్డి, హనుమంతు,నరేష్, జోగేంద్ర సింగ్, అఖిల్, సైబర్ క్రైమ్ ఆర్ఎస్ఐ గోపికృష్ణ, సైబర్ క్రైమ్ సిబ్బంది త్రిశూల్, అన్వేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ నూతన ఎస్సైగా కే. రాజశేఖర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



- గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి
- చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలి
- గతంలో ఎస్సైగా పనిచేసిన విక్రం కు మావల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బదిలీ.

సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్ :సిరికొండ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా కే. రాజశేఖర్ రెడ్డి నియామకం కాగా, గతంలో సిరికొండ ఎస్సైగా పనిచేసిన విక్రమ్ మావల పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నూతన ఎస్సై కే. రాజశేఖర్ రెడ్డి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిరికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని సూచించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక దృష్టి సారించాలని, మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు.ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు నిరంతరం కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

క్రైస్తవ మహిళపై, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం,

- మహిళలపై దాడులు ఆపాలి,
- నిందితుని వెంటనే అరెస్టు చేసి, మహిళకు న్యాయం చేయాలి,
- చేగుంట బీఎస్పీ మండల అధ్యక్షుడు భానుచందర్,



నవంబర్ 03 సీ కే న్యూస్ చేగుంట, రంగారెడ్డి జిల్లా అల్మాసుడ పరిధిలోని గల క్రైస్తవ మహిళపై జరిగిన దాడిని బీఎస్పీ చేగుంట మండల అధ్యక్షుడు భానుచందర్ తీవ్రంగా ఖండించారు.చర్చికి వెళుతున్న సమయంలో మత ఉన్మాది ఒక మహిళపై దాడి చేస్తే మహిళ సమాజంపైనే దాడి చేసినట్లేనని, మతం పేరుతో మహిళలపై దాడులు చేయడం అమానవీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించి, బాధిత మహిళకు న్యాయం జరగాలి,లేకుంటే అన్ని మతాలకు బీఎస్పీ అండగా నిలుస్తుందని భానుచందర్ స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో అని మతాలు సమానమని, ఏ వ్యక్తి అయినా అతను ఇష్టం ఉన్న మతాన్ని పాటిస్తారని తెలిపారు, ఒక మతసామరస్యాని దెబ్బ తీసే విధంగా వవ్యహరించే వ్యక్తుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి, తెలంగాణ రాష్ట్రంలో ఇటువంటి ఘటన జరగకుండా చూడాలి, దాడులు చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని అరెస్టు చేసి మహిళలకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు,

2లక్షల 50 వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన గద్వాల ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్ 28వ వార్డ్ షేరెల్లి వీధి చెందిన జాకీయ బేగం ఎ/శి మొహమ్మద్ జలీల్ కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్షల 50వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి లి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు నర్సింగ్ రావు, రామకృష్ణ, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ACB వలలో బజార్ హత్నూర్ SI రమేష్.. 40 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ACB



సికె.న్యూస్. బజార్హత్నూర్ : . అదిలాబాద్ జిల్లా. ఓ అవినీతి పోలీస్ అధికారి ఎసిబి అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. ఓకే కేసు వ్యవహారంలో 50వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు చివరికి 40000 తీసుకుంటూ ఏసీబీ అధికారు. వల ఫన్నీ రెడ్యాడ్ గా పట్టుకున్నారు



సికె.న్యూస్. గుడియత్నూర్:అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం సీత గొంది దగ్గర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన . ఇచ్చోడ మండలంలోని జామిడి గ్రామానికి చెందిన యువ .ఆర్మీ జవాను జాదవ్ సాయి ప్రసాద్... మండలంలో విషాద ఛాయలు...

కన్నతండ్రి రుణం తీర్చుకున్న కూతురు, తండ్రికి తలకొరివి పట్టిన కూతురు



నవంబర్ 04 (సీ కే న్యూస్) చేగుంట, చేగుంట పట్టణానికి చెందిన నరసింహచారి వయస్సు (48) వృత్తి రీత్యా ఆర్ఎంపీ డాక్టర్. అతను బ్రతుకుతెరువు కోసం హైదరాబాదు మలక్ పేటలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తూ రోజు చేగుంట నుండి హైదరాబాద్ కు తన స్వంత వాహనం పై హైదరాబాద్ కు వెళ్లివచ్చేవాడు.నిన్న ఉద్యోగ రీత్యా ఇంటి నుండి ఉదయం 7 గంటలకు బయలుదేరగా తూప్రాన్ నాగులపల్లి బ్రిడ్జి వద్ద కంటైనర్ లారీ అతివేగంగా,అజాగ్రత్తగా వెనకనుండి ఢీకొట్టగా తల పగిలి అక్కడికక్కడే మరణించాడు.నరసింహాచారికి ఇద్దరు కూతుర్లు రక్షిత బిటెక్ మొదటి సంవత్సరం చదువు చుండగా,అక్షర పదవ తరగతి చదువుతున్నది.నరసింహచారి అంత్యక్రియలు బుధవారం చేగుంటలో నిర్వహించగా పెద్ద కూతురు రక్షిత తండ్రికి తలకొరివి. ఈ దృశ్యం చూసిన ప్రతి ఒక్కరు కంటతడిపెట్టారు.నరసింహాచారికి ఒక్క చిన్న ఇల్లు మాత్రమే ఉంది, తనకి వృద్ధ వికారంగురాలైన నడవలేని పరిస్థితిలో ఉన్న ఆమె పనులు ఆమె చేసుకోరాని తల్లి (75) లక్ష్మీ ఉంది. ఇప్పటి వరకు మొత్తం కుటుంబం నరసింహచారి పైన ఆధారపడి ఉండేది. ఇప్పుడు ఇంటికి ఆధారం కోల్పోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఆ కుటుంబం అగమ్య గోచరంగా తయారైంది. ఈ విషయం లో తెలంగాణ ప్రభుత్వం ఆదుకోని పిల్లల చదువులకు,పెళ్లిళ్లకు అండగా నిలబడాలని బందు,మిత్రులు,అంత్యక్రియలకు వచ్చిన వారు కోరుకుంటున్నారు.

పొద్దుటూరు గ్రామంలో సైడ్ కాలవలు డ్రైనేజీల లో చెత్తాచెదారాన్ని తీయించిన

సర్పంచ్ మొగిలి కృష్ణయ్య



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం పొద్దుటూరు గ్రామంలో మురసు తీవ్ర తుఫాను ప్రభావంతో రాత్రి కురిసిన అధిక వర్షపాతం వలన రోడ్లు వెంబటి ఉన్న సైడ్ డ్రైనేజీలలో చెత్తాచదారం పేరుకుపోయి అధిక నీటి ప్రభావం వలన
సైడ్ కాలువలు నిండిపోయి రోడ్లపైకి వర్షపు నీరు ప్రవహించడంతో
తక్షణం స్పందించిన ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య యుద్ధ ప్రాతిపదికన గ్రామపంచాయతీ సిబ్బందితో సైడ్ డ్రైనేజీలను పూడిక తీపిస్తూ
దానిలోని చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న దృశ్యం
దీంతో ప్రొద్దుటూరు గ్రామ ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు
ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీమతి రజియా గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

జిలుగుమాడు ద్వారకా నగర్ లో రోడ్లు అస్తవ్యస్తం...

- ఇండ్లలో నుంచి బయటికి రావాలంటేనే ఇబ్బందిగా మారిన వైనం..
- వర్షం వస్తే చిత్తడి చిత్తడిగా మారుతున్న రోడ్లు..
- వెంటనే అధికారులు స్పందించి తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతున్న ఆ కాలనీవాసులు..



మధిర నవంబర్ 04 (సికె న్యూస్) మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు ద్వారకా నగర్ లోని రోడ్లన్నీ ఈ వర్షానికి అస్తవ్యస్తంగా తయారై చిత్తడిగా మారిందని ఆ కాలనీవాసులు వాపోతున్నారు. వర్షం వస్తే ఇంట్లో నుంచి బయటికి రాలేకపోతున్నామని అత్యవసర పరిస్థితి అయితే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కావునమున్సిపాలిటీ అధికారులు వార్డ్ కౌన్సిలర్ స్పందించి వెంటనే తగిన చర్యలు చేపట్టాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

యధావిధిగా విద్యుత్తు పునరుద్ధరణ



మధిర నవంబర్ 04(సికె న్యూస్).
మధిర మురసు తుఫాను కారణంగా నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మధిర 132 కెవి నుండి బోనకల్, మోటమర్రి, సిరిపురం సబ్ స్టేషన్ కి వెళ్ళు విద్యుత్తు సరఫరా చేసే ప్రధాన విద్యుత్ స్తంభం విరిగిపడటంతో, విద్యుత్ అంతరాయం లేకుండా ఉండుటకుప్రత్యామ్నాయంగా పెద్దగోపతి నుండి విద్యుత్ సరఫరాచేయనైనది. ఈరోజు ఈ మూడు సబ్ స్టేషన్లకు సరఫరా చేసే విద్యుత్ స్తంభాన్ని మరియు లైన్లను విద్యుత్ శాఖ అధికారులస్వీయపర్యవేక్షణలో సిబ్బంది పునరుద్ధరించి యధావిధిగా మధిర 132 కెవి నుండి విద్యుత్ సరఫరా కొనసాగించారు. ఈ మరమ్మతులు కొనసాగిన కార్యక్రమంలో మధిర డివిజన్ డి ఈ బండి శ్రీనివాసరావు, మధిర ఏడిఈ అనురాధ, బోనకల్ ఏడీఈ ఆనంద్, మధిర రూరల్ సెక్షన్ ఏఈ మైథిలి, కలకోట ఏఈ మోహన్ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ ఓటు నమోదుచేసుకోవాలి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రతినిధి కర్నాటి రామారావు.



మధిర నవంబర్ 04(సికె న్యూస్). మధిర పట్టభద్రులంతా ఓటు హక్కును నమోదు చేసుకోవాలి కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు అర్హులైన పట్టుభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు కోరారు బుధవారం కృష్ణాపురం గ్రామంలో గ్రాడ్యుయేట్ అభ్యర్థులను కలిసి వారి నుంచి వివరాలు సేకరించి వారు ఓట్లు నమోదు చేస్తున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు అనేక ప్రజా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు

కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు నియోజకవర్గం, నవంబర్,04 భద్రాద్రి కొత్తగూడెం టేకులపల్లి మండలం రేగుల తండా గ్రామానికి చెందిన ఇస్లావత్ మాన్సింగ్ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కష్టకాలంలో అండగా నిలుస్తూ రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆపదలో ఉన్న కుటుంబాలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించిన కోరం సురేందర్ సేవాభావాన్ని గ్రామస్థులు అభినందించారు.ఈ కార్య ఉంక్రమంలో సర్పంచ్ చందర్ సింగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజయ్ గణేష్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మ్యూల్ బ్యాంకు ఖాతాల వినియోగంపై ఉక్కుపాదం



- ఆపరేషన్ క్రాక్‌డౌన్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఆపరేషన్
- 51 అనుమానిత మ్యూల్ బ్యాంకు ఖాతాల గుర్తింపు
- ఖాతాలు అందించిన వారిపై 9 కేసులు నమోదు
- మీ బ్యాంకు ఖాతాలను ఇతరులకు ఇవ్వవద్దు... సైబర్ నేరగాళ్లకు సహకరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు... జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

సికె.న్యూస్. ప్రతినిధి..ఆదిలాబాద్ సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసి సంపాదించిన డబ్బును ఒకరి నుంచి మరొకరి ఖాతాలకు బదిలీ చేసేందుకు మ్యూల్ బ్యాంకు ఖాతాలను వినియోగిస్తున్న నేపథ్యంలో, అటువంటి ఖాతాలను గుర్తించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ క్రాక్‌డౌన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు.ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా జిల్లాలో మొత్తం 51 అనుమానిత మ్యూల్ బ్యాంకు ఖాతాలను గుర్తించి, సంబంధిత బ్యాంకుల సమన్వయంతో విచారణ, క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టినట్లు వెల్లడించారు. సైబర్ నేరాలకు పాల్పడే వ్యక్తులకు తమ బ్యాంకు ఖాతాలను అందించడం, ఖాతాలను ఇతరుల ద్వారా నిర్వహించడం వంటి అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించి, ఆధారాల మేరకు బాధ్యులపై ఇప్పటివరకు 9 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు.
పోలీస్ స్టేషన్‌ల వారీగా నమోదైన కేసుల వివరాలు:
- ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్ -- 3 కేసులు
- మావల పోలీస్ స్టేషన్ -- 3 కేసులు
- ఉట్నూర్ పోలీస్ స్టేషన్ -- 1 కేసు
- అదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో - 2 కేసులు.

మొత్తం -- 9 కేసులు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఎవరూ తమ బ్యాంకు ఖాతాలను ఇతరులకు వినియోగించేందుకు ఇవ్వకూడదని, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డులు, పిన్ నంబర్లు, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. కమీషన్ లేదా ఇతర ఆశలకు లోబడి తమ ఖాతాల్లోకి తెలియని వ్యక్తుల నుంచి డబ్బులు జమ చేయించుకోవడం, ఇతర ఖాతాలకు బదిలీ చేయడం వంటి చర్యలకు పాల్పడితే సైబర్ నేరాల్లో భాగస్వాములుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మీకు తెలియకుండానే తమ బ్యాంకు ఖాతాలను సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్నట్లు గుర్తించినా, అనుమానాస్పద లావాదేవీలు జరిగినా వెంటనే సంబంధిత బ్యాంకుకు, పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మ్యూల్ ఖాతాల వినియోగానికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

పొద్దుటూరు గ్రామంలో తీవ్రంగా నష్టపోయిన ఈలపోల అంజయ్య కుటుంబాన్ని పరామర్శించిన.

సర్పంచ్ మొగిలి కృష్ణయ్య



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ముసు తీవ్ర తుఫాను ప్రభావంతో రాత్రి కురిసిన అధిక వర్షపాతం వలన ప్రొద్దుటూరు గ్రామంలోని ఈలప్రోలు అంజయ్య ఇంటిలోకి అధికంగా వర్షపు నీరు వచ్చి ఇల్లంతా నీటితో నిండిపోవడంతో ఇంటిలో ఉన్న పత్తి ధాన్యం బస్తాలు తడిసి ముద్దవ్వడంతో తీవ్రంగా నష్టపోయిన ఈలప్రోలు అంజయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ మొగిలి కృష్ణయ్య గ్రామ ఉపసర్పంచ్ మతి గుర్రం చిట్టి గ్రామ వార్డు మెంబర్ శ్ తుళ్లూరు అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యూఢిల్లీలో ఏఐసీసీ సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి శ్రీ జైరాం రమేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు.

సికె.న్యూస్. ప్రతినిధి

అదిలాబాద్: ఈరోజు న్యూఢిల్లీలో గౌరవనీయులు, కేంద్ర మాజీ మంత్రివర్యులు, ఏఐసీసీ మీడియా ఇన్‌చార్జి, సీడబ్ల్యూసీ సభ్యులు శ్రీ జైరాం రమేష్ గారిని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. అదేవిధంగా శ్రీ జైరాం రమేష్ గారికి ఆదిలాబాద్ జిల్లాతో ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని, గతంలో జిల్లాతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని కూడా గుర్తుచేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:
డాక్టర్ నరేష్ జాదవ్ గారు -- అధ్యక్షులు, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ.
శ్రీ షాజిద్ ఖాన్ గారు -- మాజీ అధ్యక్షులు, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ.
శ్రీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు -- చైర్మన్, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ.



ఆదిలాబాద్ జిల్లా రాజకీయ, అభివృద్ధి అంశాలపై జరిగిన ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

మాజీ సర్పంచ్ పూనెం లక్ష్మీ నారయణ(అబాయి)చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



సీకే న్యూస్ ప్రతినిధి ఇల్లందు నియోజకవర్గ. నవంబర్.4 భద్రాద్రి జిల్లా. ఇల్లందు పురపాలకం మాజీ చైర్మెన్ యదలపల్లి అనసూర్య సోదరుడు టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామ పంచాయితి మాజీ సర్పంచ్ పూనెం లక్ష్మీ నారయణ(అబాయి)గత కొద్ధి రోజుల క్రితం అనారొగ్యంతో మరణించడంతో వారి ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు హజరై అబాయి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు కోయగూడెం సర్పంచ్ కోరం సుభాష్ చంద్రబోస్,భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి ఎట్టి హరిక్రిష్ణ,ఇల్లందు సొసైటి డైరెక్టర్ కునుసోత్ రాము, ఇల్లందు మార్కెట్ మాజీ వైస్ చైర్మెన్ తాటి భిక్షం,ఇల్లందు మాజీ ఆత్మకమిటి చైర్మెన్ మూతి క్రిష్ణ, నాయకులు మాజీ ఎంపిటిసి పూనెం సురేందర్, మామిడిగూడెం సర్పంచ్ ఈసం బాలక్రిష్ణ, మాణిక్యారం గ్రామ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు చెన్నూరి శ్రీనివాస్, దండుగుల శీవ తదితరులు పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నూతన

గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే తనయుడు ...

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పరిధిలో గోనుపాడు గ్రామం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు వలి నూతన గృహప్రవేశానికి కార్యక్రమం ముఖ్య అతిథిగా లిగద్వాల ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే తనయుడు చేతుల మీదుగా నూతన గృహాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది . ఎమ్మెల్యే తనయుడు కి ఇంటి యజమాని వలి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు .

ఎమ్మెల్యే తనయుడు మాట్లాడుతూ ....

ముందుగా నూతన గృహప్రవేశాన్ని చేసిన లబ్ధిదారులకు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. గోనుపాడు గ్రామంలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.

భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి ఎమ్మెల్యే సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ , జిల్లా సర్పంచులు మాజీ అధ్యక్షులు మజీద్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు కన్నా, హరి ప్రసాద్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

షాద్నగర్ ఎమ్మెల్యేతో కొత్తూరు ట్రాఫిక్ సిఐ మర్యాదపూర్వక భేటీ



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 04 రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం కొత్తూరుకు ట్రాఫిక్ సి ఐ గానియమతులైన సిహెచ్ ఉపేందర్ మర్యాదపూర్వకంగా షాద్నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని కలిశారు కొత్తూరు మండలానికి,కొత్త ట్రాఫిక్ సిఐ,మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో కొద్దిసేపు మాట్లాడి పలు అంశాలపై చర్చించారు మర్యాదపూర్వకంగా భేటీ స్నేహపూర్వకంగా వాతావరణం జరిగింది కొత్తూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు నూతనగా సి ఐ బాధ్యతలు చేపట్టిన సిహెచ్ ఉపేందర్ బుధవారం షాద్నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనకు పుష్పం గుచ్చు అందజేసి శుభాకాంక్షలు తెలియపరిచారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతన సిఐకి శుభాకాంక్షలు తెలియజేశారు ట్రాఫిక్ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు పట్టణాల్లో ప్రధాన రహదారులు ట్రాఫిక్కు క్రమదీకరణ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు షాద్నగర్ నుంచి షాపూర్ వరకు అక్కడక్కడ వై జంక్షన్ ల వద్ద ట్రాఫిక్ పోలీసులని నియమించాలని కోరారు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు

దండారి ఉత్సవాల్లో పాల్గొన్న గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు

- కేసీఆర్ ఉన్నప్పుడే ప్రతీ దండారి ఉత్సవాలకు రూ. 10 వేలు వచ్చేవి
- 80 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో ఆదివాసులని గుర్తించింది ఏకైక నాయకుడు కేసీఆర్
- ఆదివాసుల సంస్కృతి కాపాడడానికి రూ. 12 కోట్లతో జోడేఘాట్ లో మ్యూజియం ఏర్పాటు చేసింది కేసీఆర్



సికె.న్యూస్.. ఇచ్చోడ సిరికొండ మండలంలోని రాయిగూడ గ్రామంలో బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. గ్రామంలో ఆదివాసుల సాంప్రదాయంగా దీపావళి పండుగ సందర్భంగా నిర్వహించిన దండారి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ... కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతీ దండారి ఉత్సవాలకు రూ. 10 వేలు అందించి ఆదివాసుల సంతోషాల్లో ఉత్సవాల్లో భాగమయ్యేవారని అన్నారు. ఆదివాసులు వెనక ఉండకూడదు, వారి గ్రామంలో వారిదే రాజ్యం నడవాలి అన్న కళ మావనాటే మావరాజ్ ను సాకారం చేసి వారి గ్రామంలో వారిదే రాజ్యంగా వారినే సర్పంచ్ చేశారని అన్నారు. గ్రామస్తులు దండారి షెడ్డు నిర్మించివ్వాలని కోరారు, కచ్చితంగా దండారి షెడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. కేసీఆర్ శిష్యుడిగా మీ దండారికి రూ. 11 వేలు అందిస్తానాని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వీట్ షాప్ ప్రారంభోత్సవంలో సందడి చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నందిగామ సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 04 రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం పరిధిలోని చేగుర్ గ్రామంలో నూతనంగా నిర్వహించిన స్వీట్ షాప్ ని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య,అతిథిగా,మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై షాపుని ప్రారంభించారు ఈ సందర్భంగా షాపు యజమానికి పలు సూచనలు ఇచ్చారు కస్టమర్లకు నాణ్యమైన స్వీట్లు ఇచ్చి ప్రజలతో మమేకం కావాలని సలహాలు సూచనలు తెలియజేశారు ఈ సందర్భంగా షాపు యజమానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చేగూర్ శేఖర్ గౌడ్ అరవింద్ బుగ్గోనిగూడ మల్లేష్ వివిధ గ్రామాల నాయకులు స్థానికులు ప్రజా ప్రతినిధులు వ్యాపార నేతలు తదితరులు పాల్గొన్నారు

వలస కార్మికులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించిన కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 04 : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలో వలస కార్మికులకు డ్రగ్స్ మత్తు పదార్థాలు దుర్బవాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యల కుటుంబ జీవితాలపై పడే ప్రభావం యువత భవిష్యత్తుకు కలిగే నష్టాలను వివరించారు డ్రగ్స్ అలవాటు పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి తెలియపరిచారు మంచి జీవితాన్ని గడపాలని ఆయన కొనియాడా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు బాధ్యత కృషి చేయాలని పిలుపునిచ్చారు బుధవారం నాడు ఉదయం 11 గంటల 30 నిమిషాలకు సమయంలో కమ్యూనిటీ పోలీసింగ్ భాగంగా కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తూరు లో ఉన్న నవదుర్గ ఇండస్ట్రియల్ నందు వలస కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొత్తూరు పోలీస్ స్టేషన్ సి ఐ నాగార్జున రెడ్డి తన సిబ్బందితో పాల్గొని డ్రగ్స్ మరియు మాదక ద్రవ్యాలు గంజాయి వంటి మత్తు పదార్థాలకు వినియోగం వల్ల కలిగే అనర్థాల వాటి దుర్భవాల యువత మరియు సమాజంపై వాటి ప్రభావం గురించి కార్మికులకు వివరించారు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటి అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని సూచించారు అదేవిధంగా ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలకు ఆన్లైన్లో మోసాల గురించి ఆయన తెలియజేశారు గుర్తుతెలియని ఫోన్ కాల్స్ వస్తే అనుమాన స్పందనగా లింకులు ఓటీపీల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత మరియు బ్యాంకు ఖాతాల వివరాలను ఎవరికి తెలియచేయకూడదని ఆయన అవగాహన సదస్సులో కల్పించారు ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది కార్మికులు పాల్గొన్నారు ప్రజల్లో చట్టాల పట్ల అవగాహన పెంపొందించాలని కొనియాడారు మత్తు పదార్థాలకు వినియోగాన్ని అరికట్టడం మరియు సైబర్ నేరలో బారిన పడకుండా ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని కొత్తూరు పోలీస్ స్టేషన్ సీ ఐ కొనియాడారు

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఆర్డీవోలకు మరిన్ని అధికారాలు కల్పించాలి



- భూ భారతి దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్లో ఉండకుండా త్వరితగతిన పరిష్కరించాలి -- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- మండల కేంద్రాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టాలి
- సిద్ధాపూర్ ఎకో టౌన్పై ప్రజల ఆందోళనలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 04 :మేడ్చల్--మల్కాజిగిరి కలెక్టరేట్లో బుధవారం మేడ్చల్--మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు సంబంధించిన రెవెన్యూ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో షాద్నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొని నియోజకవర్గంలోని పలు కీలక రెవెన్యూ సమస్యలు, అభివృద్ధి అంశాలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. భూ భారతి పోర్టల్లోని ఎవీ-33, ఎవీ-15 మాడ్యూళ్ల ద్వారా భూమి రకం మార్పు, భూ విస్తీర్ణం సవరణ, ప్రొహిబిటెడ్ జాబితా నుంచి భూముల తొలగింపు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులు తహశీల్దార్ల నివేదికల ఆధారంగా జిల్లా కలెక్టర్ల ద్వారా పరిష్కారమవుతున్నాయని తెలిపారు. అయితే కలెక్టర్లపై పని ఒత్తిడి, సమయాభావం కారణంగా ఈ దరఖాస్తులు ఐదు నుంచి ఆరు నెలల పాటు పెండింగ్లో ఉంటున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, వారికి సత్వర న్యాయం జరిగేలా ఈ దరఖాస్తులను స్థానిక స్థాయిలోనే పరిష్కరించే విధంగా రెవెన్యూ డివిజనల్ అధికారులకు (=ణూ) మరిన్ని అధికారాలు కల్పించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. అదేవిధంగా సాదాబైనామా, ూ=జ పట్టాల జారీకి సంబంధించి ప్రభుత్వం త్వరితగతిన స్పష్టమైన మార్గదర్శకాలు, విధివిధానాలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. భూమి అందుబాటులో ఉన్న గ్రామాలు, మండల కేంద్రాల్లో పట్టణాల తరహాలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. దీనివల్ల మండల కేంద్రాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. డంపింగ్ యార్డుల ఏర్పాటు విషయంలో ప్రతి నియోజకవర్గానికి సంబంధించి అదే నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాల్లో సేకరించిన చెత్తను గ్రామీణ ప్రాంతాలకు తరలించడం సరైన నిర్ణయం కాదని పేర్కొంటూ, గ్రామీణ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని వ్యర్థాల నిర్వహణకు శాస్త్రీయమైన విధానాలను అమలు చేయాలని కోరారు.కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో గతంలో టీజీఐఐసీ ఆధ్వర్యంలో భూసేకరణ చేపట్టి పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. అయితే ఇటీవల అదే ప్రాంతంలో ఎకో టౌన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడంతో స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందని తెలిపారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేస్తున్న విషయాన్ని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు.గత ప్రభుత్వ హయాంలో కాలుష్యకారక పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్డు పరిధి వెలుపలకు తరలించాలంటూ టీజీఐఐసీ మెమో జారీ చేయడం వల్లే ఈ సమస్య ఉత్పన్నమైందని వివరించారు. స్థానిక ప్రజల అభిప్రాయాలు, వారి ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.దీనిపై స్పందించిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సిద్ధాపూర్ అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని, ఈ విషయంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు గాంధీ, మనోహర్ రెడ్డి, కాలె యాదయ్య, మర్రి రాజశేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సంబంధిత జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మక్కరాజిపేటలో యువతి అదృశ్యం,



(సీ కే న్యూస్) చేగుంట : చేగుంట మండలం మక్కరాజిపేట గ్రామంలో యువతి కనిపించకుండా పోయిన ఘటన కలకలం రేపింది.

గ్రామానికి చెందిన బోయిని వరలక్ష్మి (22), మక్కరాజిపేట ప్రాథమిక పాఠశాలలో వాలంటరీ టీచర్గా పనిచేస్తోంది. మంగళవారం సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదని తల్లి బోయిని సుగుణ తెలిపారు.

టైలర్ షాపుకు వెళ్తున్నట్లు చెప్పి బ్యాగుతో బయటకు వెళ్లినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. కుటుంబ సభ్యులు అన్ని చోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. ఆమె ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ వస్తోంది.దీంతో తల్లి ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బాణసంచా దుకాణాలకు అనుమతులు తప్పనిసరి



నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు :ఎస్సై జి నరేష్

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.దీపావళి పండుగ సందర్భంగా చింతకాని మండలంలోని వివిధ గ్రామాల్లో బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేయదలచిన వ్యాపారులు సంబంధిత అధికారుల నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతులు, లైసెన్సులు పొందాలని చింతకాని ఎస్సై జి నరేష్ సూచించారు.

అనుమతులు పొందిన వ్యాపారులు మాత్రమే అధికారులు నిర్ణయించిన ప్రదేశాల్లో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బాణసంచా విక్రయాల సమయంలో ప్రభుత్వ నిబంధనలు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

ఎలాంటి అనుమతులు లేకుండా బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేసినా, అక్రమంగా బాణసంచా నిల్వ చేసినా, విక్రయించినా సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పండుగ వేళ ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ వ్యాపారులు నిబంధనలను పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా పోలీస్శాఖకు సహకరించాలని ఎస్సై జి నరేష్ విజ్ఞప్తి చేశారు.

కరువు మండలం ప్రకటన.. కాగితాలకే పరిమితమా?

దీ=ూ అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్



సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (పతినిధి:దుర్గం మురళి

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించినా, నేటికీ అధికారుల పర్యవేక్షణ, రైతులకు సహాయక చర్యలు కనిపించడం లేదని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే కరువు మండలంగా ప్రకటించారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొత్తగూడ, గంగారం ఉమ్మడి మండలాల్లో కురిసే వర్షపు నీరంతా పాకాల చెరువులోకి వెళ్లిపోతున్నా, నీటిని నిల్వ చేసుకునే పెద్ద చెరువులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారువర్షాలు సమృద్ధిగా కురిసినా.. నీటి నిల్వలు లేక కరువు పరిస్థితులే!

ప్రభుత్వం వెంటనే స్పందించి రెండు మండలాల్లో సమగ్ర సర్వే నిర్వహించి, రైతులకు న్యాయం చేయాలి.

ప్రైవేట్ బస్సు డీ కోటడంతో వృద్ధుడు మృతి,



సీ కే న్యూస్ చేగుంట: చేగుంట:బుధవారం మధ్యాహ్నం 1:00 గంటకు, జాతీయ రహదారి 44పై వడియారం బైపాస్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. నిజామాబాద్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ట్రావెల్ బస్సు (నెంబర్)యుపి 65క్యూ6498) డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ, ముందు వెళ్తున్న టివిఎస్ ఎక్సెల్ (ూ35డి3515) వాహనాన్ని వెనుక నుండి ఢీ కొట్టడంతో ఈ ప్రమాదంలో టీవీఎస్ ఎక్స్ ఎల్ వాహనంపై ప్రయాణిస్తున్న దేరావత్ స్వామి (73), మాంగ్యా తండా నివాసి, అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని తూప్రాన్ సీ,హెచ్,సి మార్చురీకి తరలించారు.

మృతుడి మనవడు భాస్కర్ నాయక్, ఇచ్చిన ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి,కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు, ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు,

రేకుల ఇళ్లలో పేదల బతుకులు.. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూపులు!

అనర్హులను తొలగించి నిజమైన నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి.. ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ వీరబాబు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని, నవంబర్ 4:మండలంలోని తిరుమలాపురం గ్రామంలో పుట్ట వెంకమ్మ రేకుల ఇళ్లలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇటీవల ఈదురుగాలులు, వర్షాలకు ఇళ్ల పైకప్పులు దెబ్బతిని, పాములు, తేళ్ల భయంతో చిన్నపిల్లలతో కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి.ఇలాంటి నిరుపేద కుటుంబాలకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు కోరారు. ఈ మేరకు బుధవారం చింతకాని ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. అనర్హులను జాబితా నుంచి తొలగించి, నిజమైన అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యంగా రేకుల ఇళ్లలో నివసిస్తూ కనీస నివాస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాల పరిస్థితిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, గ్రామసభ ద్వారా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోగుల నాగమణి, గ్రామ నాయకుడు గోగుల నరసింహారావు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ కొత్త సేవలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి.కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 04 : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో స్టేట్ బ్యాంక్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సేవలను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి స్వాగతం పలికారు నూతన సేవల ద్వారా ఖాతాదారులకు మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు షాద్నగర్ టౌన్ స్థానిక ప్రజలకు చిన్న వ్యాపారులకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేసేందుకు ఫీడ్ బ్యాక్ ఫైనాన్స్ లిమిట్ విస్తరిస్తూ సేవలు అభినందనీయమని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పేర్కొన్నారు షాద్నగర్ పట్టణంలోని ఏర్పాటు చేసిన ఫీడ్ బ్యాక్ నూతన శాఖ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి బ్యాంకింగ్ సేవలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలకు పురోగతి బ్యాంకు కీలక పాత్ర పోషిస్తుందని స్థానిక ప్రజలకు ఈ సేవలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు కార్యక్రమంలో బ్యాంకు యజమాన్యం మరియు కౌన్సిలర్ బిఎస్ సుధీర్ వాణి పాండురంగారెడ్డి పార్థ అశోక్ మాజీ కౌన్సిలర్ చుట్టూ ప్రసాద్ రెడ్డి పాలమకుల చెన్నయ్య మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి కొరస్పాండెంట్ కౌన్సిలర్ సలీం పాత్రికేయులు సారపు రమేష్ టిఆర్ఎస్ నాయకులు అల్లాడ శేఖర్ దినేష్ సాగర్ మధుసూదన్ రెడ్డి వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు

పాగుంట శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు బాసు శ్యామల హనుమంతు నాయుడు కి ఆహ్వానం....



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించిన కమిటీ సభ్యులు ఉ నాయకులు ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు స్వగృహం నందు కె.టీ.దొడ్డి మండలం పాగుంట వెంకటాపురం గ్రామంలో ఈనెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు శ్యామల హనుమంతు నాయుడు కి ఆలయ కమిటీ సభ్యులు ఉ పార్టీ నాయకులు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.....ఈ కార్యక్రమంలో సోమశేఖర్ రెడ్డి,తిమ్మారెడ్డి,చక్రీధర్ రెడ్డి,ఉప సర్పంచు మురళి,ఎర్ర భీమ్ రెడ్డి, పద్మా రెడ్డి,ముని మౌర్య,తిమ్మప్ప, మహేష్, లక్ష్మణ,మరియు నాయకులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.....

ఆదిలాబాద్ జిల్లాను ప్రత్యేక కరువు జిల్లాగా ప్రకటించి, ప్రతి రైతుకు రూ.50 వేల ఆర్థిక సహాయం అందించాలి: జూ× రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ కళావేణ శంకర్



సికె.న్యూస్..ఆదిలాబాద్ ఆదిలాబాద్ జిల్లాలో పత్తి రైతులు తీవ్ర పంట నష్టాలతో ఆర్థికంగా కుదేలవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతి రైతుకు రూ.50 వేల ఆర్థిక సహాయం అందించాలని, ఆదిలాబాద్ జిల్లాను ప్రత్యేక కరువు జిల్లాగా ప్రకటించాలని జూ× రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ కళావేణ శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ రోజు జూ× ఆదిలాబాద్ జిల్లా పార్టీ కన్వీనర్ ఎస్. విలాస్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి, లోకారి, వన్‌వట్, లింగుగూడ, మామిడిగూడ, కప్పర్ల, ధైయిగూడ తదితర గ్రామాల్లో జూ× పార్టీ ఆధ్వర్యంలో కరువు యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కామ్రేడ్ కళావేణ శంకర్ వివిధ గ్రామాల్లోని పత్తి చేలల్లో పర్యటించి, పంట పరిస్థితులను పరిశీలించి, రైతులను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... జిల్లా అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు ఆదిలాబాద్ జిల్లాలోని 20 మండలాలను కరువు మండలాలుగా గుర్తించారని, ఇందులో నాలుగు మండలాలను తీవ్ర కరువు మండలాలుగా, 16 మండలాలను సాధారణ కరువు మండలాలుగా గుర్తించినట్లు తెలిపారు.

అయితే జూ× పార్టీ క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న కరువు యాత్రలో వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే అధికారుల అంచనాలకు మించి రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా ఒక ఎకరా పత్తి పంటకు 6 నుంచి 12 క్వింటాళ్ల వరకు దిగుబడి రావాల్సి ఉండగా, ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో ఒకటి, రెండు క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. ఇది ఒక్క గ్రామానికో, ఒక్క మండలానికో పరిమితమైన సమస్య కాదని, జిల్లా వ్యాప్తంగా ఇదే దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు.

వర్షాభావ పరిస్థితులు, వాతావరణ మార్పులు, సాగునీటి కొరత, విద్యుత్ సమస్యలు తదితర కారణాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెట్టుబడుల కోసం అప్పులు చేసి పత్తి సాగు చేసిన రైతులకు ఆశించిన దిగుబడి రాకపోవడంతో అప్పులు తీర్చలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట సాగు కోసం చేసిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేక రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ క్రింది చర్యలు చేపట్టాలి:

1. ఆదిలాబాద్ జిల్లాను ప్రత్యేక కరువు జిల్లాగా ప్రకటించి, జిల్లా వ్యాప్తంగా కరువు సహాయక చర్యలు చేపట్టాలి.
2. ఎకరాల ప్రాతిపదికన కాకుండా పంట నష్టపోయిన ప్రతి రైతుకు రూ.50 వేల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం అందించాలి.
3. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి వాస్తవ పంట నష్టాలను అంచనా వేయాలి.
4. పంట నష్టపోయిన రైతులకు పంటల బీమా, నష్టపరిహారం వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలి.
5. రైతులు తీసుకున్న పంట రుణాలను రీషెడ్యూల్ చేసి, వడ్డీ భారం తగ్గించి కొత్త రుణాలు అందించాలి.
6. జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి, గ్రామాలకు తాగునీరు అందించాలి.
7. పశువులకు పశుగ్రాసం, తాగునీరు అందుబాటులో ఉంచి పశుసంపదను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.
8. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడటంతో పాటు సాగునీటి వసరులను అందుబాటులోకి తీసుకురావాలి.

రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కేవలం కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకోవడం కాకుండా క్షేత్రస్థాయిలో రైతులకు వాస్తవంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన జూ× పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

ఈ కరువు యాత్రలో జూ× జిల్లా నాయకులు ఎస్. అరుణ్ కుమార్, బత్తుల గంగారెడ్డి, సిర్ర దేవేందర్, రామ్ రెడ్డి, గేదం కేశవ్, అజయ్, రవీందర్, జైతు, తుకారాం, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా లో పురపాలక,నగరపాలకసంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన మధిర నియోజక వర్గ తెలుగుదేశం శ్రేణులు.



మధిర నవంబర్ 04 (సికె న్యూస్)రెండున్నర సంత్సరాల సుపరిపాలన, బహుముఖ అభివృద్ధికి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి, నూతన పెట్టుబడులతో పారిశ్రామిక అభివృద్ధికి, ఆధునిక సాంకేతికతకు, నూతన ఉద్యోగాల కల్పనకు, ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలకు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని, ఖమ్మం పార్లమెంటరీ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పురపాలక, నగరపాలక ఎన్నికల్లో కూటమి పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా, ఈరోజు స్థానిక టిడిపి కార్యాలయంలో, మధిర పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగిన అభినందన సమావేశంలో, డాక్టర్ రామనాథం మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు ఎన్నికలు నిలిపేందుకు కోర్టుల్లో రకరకాల కేసులు వేసారని, కేసులన్నీ కొట్టివేసిన తర్వాత, నామినేషన్లు తో పాటు ఎన్నికల సందర్భంలో కూడా భీభత్సం సృష్టించి కార్యకర్తల పై భౌతిక దాడులు కూడా చేసారని, ఎంత రెచ్చగొట్టినా సంయమనం పాటించమని చంద్రబాబు యిచ్చిన ఆదేశాల మేరకు టిడిపి శ్రేణులు ప్రశాంతంగా ఎన్నికల్లో పనిచేసారని తెలిపారు.

గొడ్డలి పార్టీ కుత్సిత బుద్దులు, అనైతిక చర్యలు, స్వంత చెల్లికే ద్రోహం చేసిన జగన్ వైఖరిని

, అసహ్యించుకున్న ప్రజలు ఏకపక్షంగా కూటమి పార్టీ కి ఘన విజయాన్ని అందించి, వైసిపికి కోలుకోలేని ఘోర పరాజయం మిగిల్చారని తెలిపారు.

చంద్రబాబు,ప్రధాని మోడీ పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలిపారు. టిడిపి రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ, ఒకవైపు కూటమి పార్టీల మధ్య పురపాలిక,నగరపాలికల కేటాయింపు, అభ్యర్థుల సర్దుబాటు, ఎన్నికల వ్యూహం తదితరాలతోసతమతమౌతుంటే, మరొక వైపు వైసిపి సృష్టిస్తున్న అడ్డంకులు, చికాకులతో చంద్రబాబు ఎక్కువ పోరాటం చేయాల్సివచ్చిందని తెలిపారు. జగన్ రెడ్డి బెంగుళూర్ నుండి హెలికాప్టర్ లో వచ్చి, ఓటువేయకుండా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించి

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసాడని దుయ్యబట్టారు. మల్లాది హనుమంతరావు మాట్లాడుతూ ఎక్కడైనా ఏకగ్రీవాలు అయితే, అక్కడి వారికి యం.యల్.ఎ. టికిట్ యివ్వనన్న జగన్ రెడ్డి,

మాటకు కట్టుబడే వాడైతే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కడా పోటీచేయకూడదని పేర్కొన్నారు. ఐటిడిపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, పట్టణ టిడిపి కార్యదర్శి సట్టు వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ బోడేపూడి రేవతి, సీనియర్ నాయకులు చెరుకూరి కృష్ణారావు, వేల్పులకొండ, చెన్నం స్వామి, మహిళా నాయకురాలు మేడిపల్లి రాణి మాట్లాడుతూ కూటమి విజయం పట్ల హర్షం వ్యక్తంచేశారు.

కార్యక్రమంలో నాయకులు పాశం రామనాథం, వాసిరెడ్డి ప్రకాశరావు, మధిర పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు మేడా వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పంగాల రామకోటి,పోతినేనికోటేశ్వరరావు, గడ్డం మల్లికార్జునరావు, కేశవపట్నం రామయ్య, తిరపతి కృష్ణమూర్తి , అనుమోలు సతీష్ ,బోడేపూడివెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఈశ్వర్, చటారి ముసిలి గద్దల నరసింహారావు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉప సర్పంచ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సంగం శివకుమార్



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి నవంబర్ 04 : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని పింజర్ల గ్రామ మాజీ ఉప సర్పంచ్ సుధాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సంగం శివకుమార్ పెంజర్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ జన్మదిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ కు కలిసి పూలమాలతో శాలలతో సత్కరించి కేక్ కటింగ్ నిర్వహించారు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల ఆరాధి అభిమానాలను పేర్కొన్న మీకు జన్మదిన మరెన్నో విజయాలకు నాంది పలకాలని తెలియజేశారు ప్రజా సేవలో మరింత ఉన్నంత స్థాయికి వెతుకుతూ రాజకీయ రంగంలో వెళ్లి పదవులు పొందాలని ప్రజలకు అండగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారూ ఆయనకు ఆరోగ్యాలు తో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ళు జీవించాలని ఆకాంక్షమించారూ

మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన...

బిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ నాయకులు పద్మ వేంకటేశ్వర రెడ్డి...



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ధరూర్ మండలం గుర్రంపల్లి గ్రామానికి చెందిన మునగాపొట్టు శ్రీను పంటపొలంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ నాయకులు పద్మ వేంకటేశ్వర రెడ్డి... మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు... వీరి వెంట ఈశరయ్య,గడ్డలన్న,సుధాకర్ గ్రామస్థులు తదితరులు ఉన్నారు...

తొలిరోజు ఎల్కూర్ గ్రామ సంత గొప్పగా జరిగింది.



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : సొంత గ్రామంలోనే సంత జరగడం వల్ల సరుకులు తెచ్చుకునేందుకు మాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోయిందని ఆడవారు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ,మా గ్రామంలోనే వ్యాపారస్తుల దగ్గర సరుకులు కొని అటు వారి వ్యాపారాన్ని విజయవంతం చేస్తూ ఇటు మా అవసరాలను వినియోగదారులుగా సగౌరవంగా తీర్చుకుంటామని గ్రామ ప్రజలు హామీ ఇస్తున్నారు.

సంతను గ్రామ పెద్దలు ప్రథమ పౌరుడు కలిసి ప్రారంభించారు. సంతను సందర్శించిన మల్దకల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీహరి .

తొలి రోజు 90 శాతం ఆనందించిన వ్యాపారస్తులు. ప్రజలకు అవసరమయ్యే ప్రతి నిత్యవసర వస్తువు అందుబాటులోకి వచ్చినందున గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, మరోవారం సంతను ఇంకా గొప్పగా చేయాలని నిర్ణయించుకున్నారు.

11-11-2026 బుధవారం రోజున జరిగే సంతను ఇంకా గొప్పగా సంపూర్ణంగా విజయవంతం చేయాలని ఎల్కూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

సంపాదకీయం

మౌనం వ్యూహం కాదు!


"ఎల్‌ఏసీపై అవగాహనను మెరుగుపరచడం" అనే భావనను భారత్ లాంఛనప్రాయం చేయకపోవడం మంచిదని, ఎందుకంటే రెండు దశాబ్దాలుగా చైనా కోరుకుంటున్నది ఆ ఉమ్మడి అవగాహన కట్టుబాటు నుంచి తప్పించుకోవడమే. అస్పష్టత, ముక్కలుగా భూమిని కోసుకునే 'సలామీ స్లైసింగ్' వ్యూహంలో ఉన్న పక్షానికి లాభం.

ప్రతి అతిక్రమణనూ ప్రచారం చేయాలని దీని అర్థం కాదు. కానీ తీరు మారితే, చొరబాట్లు కొత్త ప్రాంతాలకు విస్తరిస్తే, లేదా చైనా భౌతిక ఉనికి పెరిగితే, పరిస్థితి చాలా తీవ్రమవుతుంది. గతంలో ప్రభుత్వం వాటిని బహిరంగపరిచింది: 1966లో చైనా బలగాలు ముందుకొచ్చినప్పుడు విషయం బయటపెట్టి పార్లమెంటులో చర్చించారు; 2020లో తూర్పు లద్దాఖ్‌లో అతిక్రమణలనూ అంగీకరించారు, అయితే ఆ తర్వాత పారదర్శకత కొరవడటం చూసిందే. తిరస్కరణలు, గందరగోళ సంకేతాల ధోరణి మరింత బహిరంగ సలామీ స్లైసింగ్‌ను ప్రోత్సహిస్తుంది. ఎలా స్పందించాలన్న ప్రశ్నకు అనుభవమే సమాధానం: 2014 సెప్టెంబర్‌లో షీ భారత్ పర్యటన తొలి రోజే ప్రధాని మోదీ చుమార్ అతిక్రమణను ఆయనతో ప్రస్తావించారు; యథాతథ స్థితి పునరుద్ధరణకు చైనా అంగీకరించడంలో అది కీలకం. తూర్పు లద్దాఖ్‌లో మాత్రం 2020 ఏప్రిల్ నాటి యథాతథ స్థితి ఆరేళ్ల తర్వాతా పూర్తిగా పునరుద్ధరణ కాలేదన్న విషయం ఇక్కడ ప్రస్తావనార్హం. కాబట్టి చైనా వద్దతిని, అంటే చిన్న చిన్న లాభాలను కలిపి తనకు అనుకూలమైన కొత్త పరిస్థితిని సృష్టించే ఆటను, భారత్ సాగనివ్వకూడదు. భారత వైపు ఎల్‌ఏసీ లోపల చైనా బలగాలు ఉంటే, లేదా భారత బలగాల క్రమమైన గస్తీని పీఎల్‌ఏ అడ్డుకుంటే, దాన్ని బహిరంగంగా అంగీకరించడమే మేలు. నిజాయితీ బీజింగ్‌తో వ్యవహరించే ఢిల్లీ చేతిని బలపరుస్తుంది, బలహీనం చేయదు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్న ఈ సందర్భంలో, ప్రభుత్వం పార్లమెంటుకు, ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. అరుణాచల్ ప్రజల మాటలను నిర్లక్ష్యం చేయకుండా, భయాందోళనలు సృష్టించకుండా, వాస్తవాలు చెప్పడమే సరైన మార్గం.

అరుణాచల్ ప్రదేశ్‌లోని అసఫిలా, టక్సింగ్, లాంగ్జు ప్రాంతాల్లో చైనా సైన్యం (పీఎల్‌ఏ) అతిక్రమణలకు పాల్పడుతోందన్న వార్తలు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. వాస్తవాలు స్పష్టంగా లేవు, అధికారికంగా అంగీకరించలేదు. కానీ ఈ సరిహద్దులో ఏదో అసాధారణంగా జరుగుతోందనడానికి సంకేతాలున్నాయి. జూన్ 26న 'నాహ్ వెల్ఫేర్ సొసైటీ' అనే స్థానిక గిరిజన సంఘం, చైనా సైన్యం టక్సింగ్ చుట్టుపక్కల భారత భూభాగాన్ని ఆక్రమించి, సంప్రదాయ మేత, వేట భూముల్లో రోడ్లు, వంతెనలు, శిబిరాలు నిర్మించిందని జిల్లా అధికారులకు లేఖ రాసింది. సైన్యం ఈ ఆరోపణలను "తప్పు, ఆధారం లేనివి" అని కొట్టిపారేసింది. చైనా సైనికులు భారత్ గుర్తించే వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ)కు ఆరు నుంచి ఏడు కిలోమీటర్ల లోపల గుడారాలు వేశారని నివేదికలు చెబుతున్నాయి. అక్టోబర్ 22న రాజస్థాన్‌లోని అల్వార్‌లో ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) డైరెక్టర్ జనరల్ శత్రుజీత్ సింగ్ కపూర్, "అరుణాచల్‌లో పలుచోట్ల ఎదురుపడిన పరిస్థితి వచ్చింది, అది ఇంకా కొనసాగుతోంది" అన్నారు; సమస్య ఎంత విస్తృతమో తెలిపిన తొలి అధికారిక మాట ఇదే. విదేశాంగ శాఖ ప్రతినిధి వివరాలకు రక్షణ శాఖను అడగమని చెబుతూ, చైనా బలగాలు నిర్దేశిత గస్తీ పద్ధతుల నుంచి పక్కకు తప్పినప్పుడు పరిస్థితి "అప్పుడప్పుడు చెదిరిపోతుంది" అన్నారు. చైనా ప్రతినిధి అక్టోబర్ 26న తమది "సాధారణ సరిహద్దు గస్తీ" అని చెప్పారు. ముఖ్యమంత్రి పెమా ఖాండూ అక్టోబర్ 29న ఇంకా స్పష్టంగా, "అతిక్రమణ జరిగింది, అది జరుగుతూనే ఉంటుంది" అన్నారు; మెక్‌మహాన్ రేఖను చైనా గుర్తించకపోవడమే కారణమన్నారు. ఏ పక్షమూ ఎదురుపడటాన్ని ఖండించలేదు. ఈ ప్రతిష్టంభన, ఆగస్టు 25న బీజింగ్‌లో జరిగిన 25వ ప్రత్యేక ప్రతినిధుల చర్చలు, సరిహద్దు వ్యవహారాల సంప్రదింపుల యంత్రాంగం (డబ్ల్యూఎంసీసీ) సమావేశాలు, సెప్టెంబర్ 12-13న న్యూఢిల్లీలో బ్రిక్స్ సదస్సుకు షీ జిన్‌పింగ్ దాదాపు ఏడేళ్ల తర్వాత చేసిన పర్యటన మధ్య కూడా కొనసాగిందని నివేదికలు చెబుతున్నాయి.

తూర్పు సెక్టార్‌లో చైనా అతిక్రమణలు కొత్తవి కావు. గతంలో అంతర్జాతీయ సరిహద్దుకు దక్షిణాన చైనా ఆక్రమణలు నామ్కా చూ, సుమ్డొరొంగ్ చూ లోయలు, లాంగ్జువంటి కొన్ని పాకెట్లకే పరిమితం; మిగతాచోట్ల ఎల్‌ఏసీ, సరిహద్దు ఒకటే. చైనా ఇప్పుడు మరింత లోతుగా చొరబడి ఉంటే, కొత్త ప్రాంతాల్లో నిలిచి ఉంటే, లేదా భారత గస్తీ బృందాలను కొన్ని ప్రాంతాలకు వెళ్లకుండా అడ్డుకుంటే, ఇది తీవ్రమైన పరిణామమే, అయితే ఊహించనిది కాదు. 2020లో తూర్పు లద్దాఖ్‌లో చేసినదాన్ని తూర్పు సెక్టార్‌లోనూ చైనా ప్రయత్నించవచ్చని చాలామంది హెచ్చరించారు. చైనా వ్యాఖ్యాతలు ఏమీ దాచుకోవడం లేదు: ఐటీబీపీ డీజీ మాట్లాడిన మరుసటి రోజే ఒకరు, చైనా "కనీస లక్ష్యం" 1959 రేఖను అమలు చేయడమేనని, పశ్చిమ సెక్టార్‌లో అది చాలావరకు సాధించిన చైనా తూర్పు సెక్టార్‌లోనూ అమలు చేసే అవకాశం "చాలా ఎక్కువ" అని రాశారు. 1959 నాటి ఎల్‌ఏసీకి భారత్ వద్ద విలువ లేదు. చైనా ఆ రేఖను 1914నాటి పటాల అక్షాంశాలను ప్రస్తుత పటాలపై బదిలీ చేసి, ఎత్తైన జలవిభాజక రేఖను విస్మరించి నిర్ణయిస్తుంది; ఈ పద్ధతి శాస్త్రీయం కాదని భారత్ ఎప్పుడూ అంగీకరించలేదు. ఎల్‌ఏసీ అంటే క్షేత్రస్థాయిలో వాస్తవంగా ఉన్న నియంత్రణ రేఖ అని, ఊహాత్మక లేదా చారిత్రక రేఖ కాదని 1993 శాంతి, ప్రశాంతత ఒప్పందం చర్చల్లో భారత్ స్పష్టం చేసింది. 2005 రాజకీయ పారామితుల ఒప్పందం సరిహద్దు పరిష్కారంలో "సరిహద్దు ప్రాంతాల వాస్తవ పరిస్థితి"ని పరిగణనలోకి తీసుకోవాలని కూడా నిర్దేశిస్తుంది. చైనా అతిక్రమణలు ఎల్‌ఏసీని కచ్చితంగా గౌరవించాలని, యథాతథ స్థితిని ఏకపక్షంగా మార్చకూడదని చెప్పే ఒప్పందాలకు విరుద్ధం. పైగా చైనా ఇప్పుడు ఎల్‌ఏసీని సార్వభౌమత్వ పదాల్లో నిర్వచిస్తోంది, ఇది ఆ భావనకే విరుద్ధం, ఎందుకంటే 1993లో రెండు దేశాలు ఈ పదాన్ని తొలిసారి వాడినప్పుడు, ఎల్‌ఏసీ ప్రస్తావన సరిహద్దు అంశంపై తమ స్థానాలకు భంగం కలిగించదని స్పష్టంగా చెప్పుకున్నాయి. భారత్ మాత్రం ఎల్‌ఏసీపై "భిన్న అవగాహనలు" ఉన్నాయని తరచూ అంటోంది; ఇది చైనా అతిక్రమణలకు కొంత చట్టబద్ధత ఇచ్చి, సొంత స్థానాన్ని బలహీనపరుస్తుంది. 1996 ఒప్పందం పటాల మార్పిడి ద్వారా ఎల్‌ఏసీ మొత్తం అలైన్‌మెంట్‌పై "ఉమ్మడి అవగాహన"కు రావాలని కూడా నిర్దేశించింది. ఆగస్టు ఎనిమిది అంశాల ఏకాభిప్రాయంలోని

పనికొచ్చే పలుకు



గత అనుభవమే నిజమైన జ్ఞానం!

జీవితంలో ప్రతి ఒక్కరికీ ఎదగాలని, ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆశ ఉంటుంది. అయితే ప్రతి ప్రయాణం విజయాలతోనే సాగదు. కొన్నిసార్లు ఎదురుదెబ్బలు తగులుతాయి. నమ్మినవాళ్లు దూరమవుతారు. చేసిన ప్రయత్నాలు విఫలమవుతాయి. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముడతాయి. మన సామర్థ్యంపై మనకే అనుమానం కలుగుతుంది. అలాంటి సమయంలో కొందరు నిరాశతో కుంగిపోతే, మరికొందరు ఆ కష్టాలనే తమ ఎదుగుదలకు పునాదులుగా మార్చుకుంటారు. నిజానికి కష్టకాలం మనకు ఎన్నో జీవిత పాఠాలు నేర్పిస్తుంది. మన బలహీనతలు ఏమిటి? ఎక్కడ తప్పు చేశాం? ఎవరిని అతిగా నమ్మాం? ఏ విషయంలో క్రమశిక్షణ కోల్పోయాం? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతికినప్పుడే మనలో మార్పు మొదలవుతుంది. అందుకే జీవితం మళ్లీ ఎదిగే అవకాశం ఇచ్చినప్పుడు గతాన్ని పూర్తిగా మర్చిపోకూడదు. కష్టకాలం నేర్పిన పాఠాలను గుర్తుంచుకోవాలి.

ఒక వ్యక్తి వ్యాపారంలో భారీగా నష్టపోయాడనుకుందాం. ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డాడు. ఆ సమయంలో అనవసర ఖర్చులు తగ్గించుకోవడం, ప్రతి రూపాయి విలువ తెలుసుకోవడం, సరైన వ్యక్తులను ఎంచుకోవడం నేర్చుకున్నాడు. కొంతకాలానికి మళ్లీ వ్యాపారాన్ని ప్రారంభించే అవకాశం వచ్చింది. ఇప్పుడు గత అనుభవాలను మర్చిపోయి పాత తప్పులే చేస్తే మళ్లీ నష్టపోవాల్సి వస్తుంది. అదే అనుభవాలను పాఠాలుగా స్వీకరించి ఆచితూచి అడుగులు వేస్తే విజయానికి బాటలు పడతాయి. ఈ సూత్రం వ్యాపారానికే కాదు.. ఉద్యోగం, కుటుంబం, స్నేహాలు, వ్యక్తిగత సంబంధాలు ఇలా ప్రతి విషయంలోనూ వర్తిస్తుంది. అయితే ఒకసారి విజయం సాధించగానే కొందరిలో అహంకారం పెరుగుతుంది. తమకంటే తెలివైనవారు ఎవరూ లేరన్న భావనతో ఇతరుల సలహాలను పట్టించుకోరు. ఇది మరో పతనానికి ఆరంభం కావచ్చు. అందుకే ఎదిగిన కొద్దీ వినయం పెరగాలి. వినయం అంటే మనల్ని మనం తక్కువ చేసుకోవడం కాదు.. ఇంకా నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని అంగీకరించడం. మన విజయం ఇతరులను కించపరిచేందుకు కాదు, మన వ్యక్తిత్వాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపయోగపడాలి.

మళ్లీ ఎదిగే అవకాశం వచ్చినప్పుడు లక్ష్యంపై పూర్తి దృష్టి పెట్టాలి. గతంలో ఎదురైన అవమానాలకు సమాధానం చెప్పాలనే ఆవేశంతో కాకుండా, భవిష్యత్తులో సాధించాల్సిన విజయాల కోసం పనిచేయాలి. ఇతరులతో పోల్చుకోవడం, పక్కవారి ఎదుగుదలను చూసి అసూయపడటం, అనవసరమైన విషయాలతో సమయాన్ని వృథా చేయడం మానుకోవాలి. ప్రతిరోజూ కొంత సమయాన్ని మన లక్ష్యాల కోసం కేటాయించాలి. సమయపాలన, ఆరోగ్యం, ఆర్థిక క్రమశిక్షణ, నిరంతర అభ్యాసం మన జీవనశైలిలో భాగం కావాలి. ఫలితం వెంటనే రాలేదని నిరుత్సాహపడకూడదు. ఎందుకంటే చిన్న చిన్న ప్రయత్నాలే కొంతకాలానికి పెద్ద విజయాలుగా మారతాయి. గుర్తుంచుకోండి.. కష్టకాలం నేర్పిన పాఠాలు మనకు రక్షణ కవచాలు. వినయం మన వ్యక్తిత్వానికి అందం. క్రమశిక్షణ విజయానికి పునాది. జీవితం మరో అవకాశం ఇచ్చినప్పుడు గతంలో కోల్పోయిన వాటిని తలుచుకుంటూ ఆగిపోకండి. ఈసారి మరింత పరిణతితో, పట్టుదలతో ముందడుగు వేయండి. రెండో అవకాశం రావడం అదృష్టం కావచ్చు.. కానీ దాన్ని విజయంగా మార్చుకోవడం మాత్రం మన చేతుల్లోనే ఉంటుంది!

'దూకుడు'కు ప్రజాతీర్పుతో బ్రేక్!




అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లకు ఎదురుదెబ్బ.. కాంగ్రెస్‌పై డెమోక్రాట్ల పట్టు.. ట్రంప్ విధానాలపై ప్రజాగ్రహానికి ప్రతిబింబం.. 2020 నాటి వైఖరికి భిన్నంగా ఓటమిని అంగీకరించిన అధ్యక్షుడు.. అయినా రాజకీయ బాధ్యత స్వీకరించేందుకు నిరాకరణ.. అమెరికా ప్రజాస్వామ్యానికి ఈ ఎన్నికలు ఇస్తున్న సందేశమేమిటి?

అమెరికా రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలోని రిపబ్లికన్ పార్టీకి 2026 మధ్యంతర ఎన్నికలు గట్టి ఎదురుదెబ్బను మిగిల్చాయి. అధికారంలో ఉన్న అధ్యక్షుడి పాలనకు ప్రజామోదం ఏ స్థాయిలో ఉందో పరీక్షించే ఈ ఎన్నికల్లో ఓటర్లు ట్రంప్ విధానాలపై తమ అసంతృప్తిని స్పష్టంగా వ్యక్తం చేశారు. ప్రతినిధుల సభతో పాటు సెనేట్‌లోనూ డెమోక్రాట్లు ఆధిపత్యం సాధించడంతో అమెరికా కాంగ్రెస్‌పై వారి పట్టు బిగిసింది. సంప్రదాయంగా రిపబ్లికన్లకు బలమైన ప్రాంతాల్లోనూ డెమోక్రాట్లు విజయాలు సాధించడం ఈ ఫలితాల్లో ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. సాధారణంగా అధ్యక్ష ఎన్నికలకు రెండేళ్ల తర్వాత జరిగే మధ్యంతర ఎన్నికలను అధికారంలో ఉన్న ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణగా పరిగణిస్తారు. అధ్యక్షుడి విధానాలు, ఆర్థిక పరిస్థితులు, ప్రజా సంక్షేమం, విదేశాంగ వ్యవహారాలపై ఓటర్లు తమ అభిప్రాయాన్ని బ్యాలెట్ ద్వారా వెల్లడిస్తారు. ఈసారి ట్రంప్ స్వయంగా ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొని, తన పాలనకు ప్రజామోదం కోరారు. అయితే ఫలితాలు మాత్రం ఆయనకు అనుకూలంగా రాలేదు. ద్రవ్యోల్బణం, నిత్యావసరాల ధరలు, ఇంధన వ్యయాలు, వాణిజ్య సుంకాలు, ఇరాన్‌తో యుద్ధ పరిణామాలు ప్రజలపై ప్రభావం చూపినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై అమెరికా ఆధిపత్యాన్ని పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చిన ట్రంప్‌కు దేశీయ ఆర్థిక పరిస్థితులే రాజకీయ బలహీనతగా మారాయి. ప్రజలకు కావాల్సింది కేవలం జాతీయవాద నినాదాలు, విదేశాంగ దూకుడు మాత్రమే కాదని, తమ కుటుంబాల ఆర్థిక భద్రత, ఉపాధి అవకాశాలు, కొనుగోలు శక్తి, భవిష్యత్తుపై భరోసా కూడా ముఖ్యమని ఈ తీర్పు చాటిచెప్పింది. ప్రజల రోజువారీ జీవితాలను ప్రభావితం చేసే అంశాలను విస్మరిస్తే ఎంతటి ప్రజాకర్షణ కలిగిన నాయకుడైనా ఓటమి నుంచి తప్పించుకోలేడని ఎన్నికలు మరోసారి నిరూపించాయి.

ఈ ఎన్నికల ఫలితాల కంటే వాటిపై ట్రంప్ స్పందించిన తీరు అంతర్జాతీయంగా మరింత చర్చకు దారితీసింది. 2020 అధ్యక్ష ఎన్నికల్లో జో బైడెన్ చేతిలో ఓటమిని అంగీకరించకుండా ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు చేయడం, న్యాయస్థానాల్లో సవాళ్లు విసరడం, చివరకు 2021 జనవరి 6న క్యాపిటల్ భవనంపై ఆయన మద్దతుదారులు దాడికి దిగడం అమెరికా ప్రజాస్వామ్య చరిత్రలో మాయని మచ్చగా మిగిలిపోయాయి. ఎన్నికల ఫలితాలను ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్య సంస్థల విశ్వసనీయతపైనే సందేహాలు రేకెత్తించిన ట్రంప్, ఇప్పుడు తన పార్టీ పరాజయాన్ని అంగీకరించడం గమనార్హం. డెమోక్రాట్ల విజయాన్ని గుర్తిస్తూ వారితో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించడం కొంత సానుకూల పరిణామమే.

అయితే ఈ అంగీకారంలోనూ ఆయన రాజకీయ చతురత కనిపిస్తోంది. ఓటమికి తన పాలనలోని లోపాలు కారణం కాదని, తాను నేరుగా ఎన్నికల బరిలో లేకపోవడమే ఫలితాలపై ప్రభావం చూపిందని వ్యాఖ్యానించడం ద్వారా రాజకీయ బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఇరాన్‌తో యుద్ధం కూడా రిపబ్లికన్ల ఓటమికి ఒక కారణమై ఉండవచ్చని అంగీకరించినప్పటికీ, తన నిర్ణయాలను సమర్థించుకోవడం మానలేదు. డెమోక్రాట్లు ప్రతిపాదించే చట్టాలు తనకు అమోదయోగ్యంగా లేకపోతే వీటో అధికారాన్ని ఉపయోగిస్తానని హెచ్చరించారు. అంటే ఎన్నికల ఫలితాలను అంగీకరించడం ఒక ఎత్తయితే, వాటి ఆధారంగా రాజకీయ వైఖరిలో మార్పు తీసుకురావడం మరో ఎత్తు. ప్రజాస్వామ్యంలో ఓటమిని అంగీకరించడం బలహీనత కాదు. ప్రజల తీర్పును గౌరవించడం ప్రతి నాయకుడి కనీస బాధ్యత. 2020 నాటి పరిణామాలతో పోలిస్తే తాజా స్పందన అమెరికా ప్రజాస్వామ్య వ్యవస్థపై కొంత విశ్వాసాన్ని పునరుద్ధరించే అంశమే. అయితే ఓటమిని అంగీకరించడంతోనే బాధ్యత పూర్తికాదు. ప్రజలు ఎందుకు వ్యతిరేకించారో గుర్తించి, విధానాల్లో అవసరమైన మార్పులు చేసుకోవడమే నాయకత్వానికి పరీక్ష. ట్రంప్ ఆ పరీక్షను ఎలా ఎదుర్కొంటారన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

మరోవైపు డెమోక్రాట్ల విజయంతో అమెరికా అధికార వ్యవస్థలో కీలకమైన సమతుల్యత మారనుంది. కాంగ్రెస్‌లో రెండు సభలపైనా వారి ఆధిపత్యం ఏర్పడటంతో ట్రంప్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై పర్యవేక్షణ పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ బిల్లులను అడ్డుకోవడం, కీలక నియామకాలపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం, పాలనా నిర్ణయాలపై విచారణలు చేపట్టడం వంటి అవకాశాలు డెమోక్రాట్లకు లభిస్తాయి. దీంతో రాబోయే రెండేళ్లు అమెరికాలో అధికార పక్షం, ప్రతిపక్షం మధ్య రాజకీయ ఘర్షణలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే దీనివల్ల ట్రంప్ పాలన పూర్తిగా స్తంభించిపోతుందని భావించడం సరికాదు. అమెరికా రాజ్యాంగం అధ్యక్షుడికి కొన్ని స్వతంత్ర అధికారాలను కల్పించింది. విదేశాంగ విధానం, వాణిజ్య సుంకాలు, కార్యనిర్వాహక నిర్ణయాల విషయంలో ఆయనకు ఇంకా గణనీయమైన స్వేచ్ఛ ఉంటుంది. ఈ పరిణామాలు అంతర్జాతీయ రాజకీయాలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం చూపవచ్చు. భారత్‌కు కూడా అమెరికాతో వాణిజ్య సంబంధాలు, రక్షణ సహకారం, సాంకేతిక భాగస్వామ్యం, వీసా విధానాల విషయంలో ఈ రాజకీయ మార్పులు కీలకం కానున్నాయి. ట్రంప్ అనుసరిస్తున్న రక్షణాత్మక వాణిజ్య విధానాలపై కాంగ్రెస్‌లో ఒత్తిడి పెరిగితే భారత్‌కు కొన్ని కొత్త అవకాశాలు ఏర్పడవచ్చు. అయితే అమెరికా జాతీయ ప్రయోజనాల విషయంలో పార్టీల మధ్య కొనసాగింపు ఉంటుందన్న వాస్తవాన్ని విస్మరించరాదు. డెమోక్రాట్ల ముందున్న సవాలు కూడా చిన్నదేమీ కాదు. ట్రంప్‌పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను తమ విజయంగా మలుచుకోవడం ఒక ఎత్తయితే, మెరుగైన పాలన అందించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మరో ఎత్తు. ప్రతీకార రాజకీయాలకు ప్రాధాన్యమివ్వకుండా ప్రజల ఆర్థిక సమస్యలు, ఉపాధి, సామాజిక భద్రతపై దృష్టి సారించాల్సిన బాధ్యత వారిపై ఉంది. అంతిమంగా ఈ ఎన్నికలు ప్రపంచానికి ఇచ్చిన సందేశం ఒక్కటే.. అధికారం ఎంత బలంగా కనిపించినా ప్రజల తీర్పు ముందు తలవంచక తప్పదు. ప్రజాస్వామ్యంలో నాయకులు శాశ్వతం కాదు.. ప్రజల విశ్వాసమే నిజమైన రాజకీయ బలం! ■



జ్ఞానం మనకు ఎన్నో విషయాలను పరిచయం చేస్తుంది. అనుభవం వాటిని ఎలా ఆచరించాలో నేర్పిస్తుంది. కానీ వివేకం మాత్రమే ఎప్పుడు, ఎక్కడ, ఎలా వ్యవహరించాలో తెలియజేస్తుంది. ఎక్కువ విషయాలు తెలిసినంత మాత్రాన ఎవరూ గొప్పవారు కాలేరు. తెలిసిన విషయాలను లోతుగా అర్థం చేసుకొని, పరిస్థితులను బట్టి సరైన నిర్ణయాలు తీసుకునేవారే నిజమైన విజేతలు. ఎందుకంటే జ్ఞానం మన ఆలోచనలకు పదును పెడితే.. అనుభవం వాటికి పరిపక్వతనిస్తుంది. వివేకం మాత్రం మన వ్యక్తిత్వానికి విలువను తెస్తుంది. తెలుసుకోవడం గొప్ప కాదు.. తెలిసిన దాన్ని సరిగ్గా ఉపయోగించుకోవడమే అసలైన గొప్పతనం!

-మహాదేవ

వింతల్లో వింతలు

చిన్న రబ్బర్ బ్యాండ్.. భారీ ప్రపంచ రికార్డు!



సాధారణంగా రబ్బర్ బ్యాండ్‌తో ఏదైనా కట్టేస్తాం.. కానీ అమెరికాలోని డెట్రాయిట్‌కు చెందిన క్లాడ్ పి. మూర్ మాత్రం వాటితో ఏకంగా ప్రపంచ రికార్డునే చుట్టేశాడు! 2015లో మొదలుపెట్టిన ఈ ప్రయత్నం పదకొండేళ్లకు 11,578 పౌండ్ల (5,251 కిలోల) భారీ రబ్బర్ బ్యాండ్ బంతిగా రూపుదిద్దుకుంది. ఏనుగు బరువుతో సమానమైన ఈ బంతిని క్రేన్ సాయంతో తూకం వేయగా గిన్నిస్ రికార్డు దక్కింది. గతంలో ఉన్న రికార్డును కూడా బద్దలుకొట్టాడు. చిన్నప్పటి సరదా.. పట్టుదల ఉంటే ఎంత పెద్దదైనా అవుతుందని క్లాడ్ నిరూపించాడు. ఇక ఆయన ఇంట్లో రబ్బర్ బ్యాండ్ కనిపిస్తే మాత్రం ఎవరూ చిన్నమాట చూడకూడదేమో!

రాధికా ఆప్టేకు ఎస్‌కేఎన్ కౌంటర్..

పాత వీడియోతో నిర్మాతకే రివర్స్ పంచ్!



తెలుగు చిత్ర పరిశ్రమపై నటి రాధికా ఆప్టే చేసిన వ్యాఖ్యలు మరోసారి టాలీవుడ్‌లో చర్చకు తెరలేపాయి. పరిశ్రమలో మహిళల పట్ల వ్యవహరించే తీరు, హీరోహీరోయిన్ల మధ్య వయసు వ్యత్యాసం వంటి అంశాలపై ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. తాజాగా ఓ తెలుగు సినిమాలో తనకంటే చాలా పెద్ద వయసున్న హీరోతో రొమాన్స్ చేయాల్సి వచ్చిందని, తన పాత్ర మేనమామను పెళ్లి చేసుకోవాల్సి వచ్చిందని ఆమె వెల్లడించారు. సినిమా పేరు చెప్పకపోయినా, ఈ వ్యాఖ్యలు బాలకృష్ణ నటించిన 'లెజెండ్' సినిమాను ఉద్దేశించినవేనని నెటిజన్లు భావిస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై నిర్మాత ఎస్‌కేఎన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ దక్షిణాది పరిశ్రమలో అవకాశాలు పొందినవారు, ఇక్కడి సంస్కృతి, సినిమా పద్ధతులను గౌరవించాలని సూచించారు. నిర్మాణాత్మక విమర్శలకు స్వాగతం పలకాల్సిందే కానీ, ఒక పరిశ్రమను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నది ఆయన అభిప్రాయం. అయితే ఇక్కడే అసలు ట్విస్ట్ మొదలైంది. రాధికా ఆప్టేకు ఎస్‌కేఎన్ కౌంటర్ ఇవ్వడాన్ని కొందరు సమర్థిస్తుంటే, మరికొందరు మాత్రం గతంలో తెలుగు హీరోయిన్లపై ఆయన చేసిన వ్యాఖ్యలను బయటకు తీస్తున్నారు. తెలుగు మాట్లాడే అమ్మాయిల కంటే తెలుగు రాని హీరోయిన్లనే ప్రోత్సహిస్తామంటూ గతంలో ఆయన చేసిన వ్యాఖ్యల వీడియోలను మళ్లీ వైరల్ చేస్తున్నారు. వైష్ణవి చైతన్యను ఉద్దేశించే ఆ వ్యాఖ్యలు చేశారంటూ అప్పట్లో పెద్ద చర్చే జరిగింది. దీంతో ఇప్పుడు నెటిజన్ల ప్రశ్న ఒక్కటే.. తెలుగు అమ్మాయిల విషయంలో గతంలో అలా మాట్లాడిన నిర్మాత, ఇతరులు తెలుగు పరిశ్రమను విమర్శించినప్పుడు మాత్రం గౌరవం గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసం? మొత్తానికి రాధికా ఆప్టే వివాదం కాస్తా ఎస్‌కేఎన్ పాత వ్యాఖ్యల చుట్టూ కొత్త చర్చకు దారితీసింది.

హాట్ స్టార్!



మళ్లీ మొదలైన హీరోయిన్ వేట





రామ్ చరణ్, సుకుమార్ కాంబోలో తెరకెక్కనున్న భారీ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. చరణ్ కెరీర్‌లో 17వ చిత్రంగా రూపొందనున్న ప్రాజెక్ట్ ఇటీవలే ప్రారంభమైంది. అయితే సినిమా ప్రారంభోత్సవం జరిగినప్పటికీ హీరోయిన్ ఎవరనే విషయంపై చిత్రబృందం ఎలాంటి ప్రకటన చేయలేదు.

ముహూర్తపు వేడుకలోనే కథానాయిక పేరు బయటకు వస్తుందని అభిమానులు ఆశించినా, నిరాశే ఎదురైంది. దీనికి కారణం హీరోయిన్ ఎంపిక ఇంకా కొలిక్కి రాకపోవడమేనని ఫిల్మ్‌నగర్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

తొలుత కొందరు కథానాయికల పేర్లను పరిశీలించిన ప్పటికీ, తాజాగా ఆ ప్రతిపాదనలను పక్కన పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో మరోసారి కొత్త హీరోయిన్ కోసం అన్వేషణ మొదలైందనే టాక్ వినిపిస్తోంది. అయితే హీరోయిన్ విషయంలో వినిపిస్తున్న పేర్లు కూడా ఆసక్తికరంగా మారాయి. సారా అర్జున్, అనీత్ పడ్డా, భాగ్యశ్రీ బోర్సే వంటి పేర్లు గతంలో ప్రచారంలోకి వచ్చాయి. తాజాగా మరో హీరోయిన్‌ను కూడా పరిశీలిస్తున్నట్టు సమాచారం. అయితే ఈ పేర్లలో ఏదీ అధికారికంగా ఖరారు కాలేదు. దర్శకుడు సుకుమార్ స్వయంగా లుక్ టెస్ట్ నిర్వహించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలనుకుంటున్నట్లు కథనాలు వస్తున్నాయి. మరోవైపు డిసెంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేలా సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చరణ్-సుకుమార్ కలిసి చేస్తున్న సినిమా కావడంతో హీరోయిన్ ఎంపికపైనా భారీ ఆసక్తి నెలకొంది. మరి ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో చరణ్‌కు జోడీగా నటించే అదృష్టం ఎవరిని వరిస్తుందో చూడాలి.

'రామాయణం'లో కాసుల వేట!

బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన పౌరాణిక చిత్రం 'రామాయణ' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయిపల్లవి సీతాదేవిగా, యశ్ రావణుడిగా నటించిన ఈ భారీ చిత్రం నవంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే కొన్ని అంతర్జాతీయ ప్రాంతాల్లో పెయిడ్ ప్రివ్యూలు ప్రారంభమయ్యాయి. ఇక ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్‌లో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది.

నవంబర్ 4నాటికి భారత్‌లోనే బ్లాక్ సీట్లతో కలిపి సుమారు రూ.104.58 కోట్ల గ్రాస్ అడ్వాన్స్ బుకింగ్స్ నమోదైనట్లు ట్రేడ్ నివేదికలు వెల్లడించాయి. ప్రపంచవ్యాప్తంగా ఓపెనింగ్ వీకెండ్ ప్రీ సేల్స్ ఇప్పటికే రూ.100 కోట్ల మార్కును దాటగా, కొన్ని నివేదికలు ఈ మొత్తం రూ.115 కోట్లకు చేరినట్లు పేర్కొంటున్నాయి. దీంతో తొలి వారాంతంలో 'రామాయణ' ఎలాంటి వసూళ్లు సాధిస్తుందనే ఆసక్తి నెలకొంది. హాలీవుడ్ దిగ్గజ సంగీత దర్శకుడు హన్స్ జిమ్మర్, ఏఆర్ రెహమాన్ కలిసి సంగీతం అందించడం సినిమాకు మరో ప్రత్యేక ఆకర్షణ. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న ఈ రెండు భాగాల భారీ ప్రాజెక్టులో తొలి భాగం ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి. ప్రీ సేల్స్‌లో చూపిస్తున్న జోరు థియేటర్లలోనూ కొనసాగితే బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు నమోదయ్యే అవకాశం ఉంది.



'కాకా'.. తెలుగు హక్కులకు రూ.70 కోట్ల డిమాండ్



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కాకా'పై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదలకు సిద్ధమవుతున్న సినిమా ఇంకా చిత్రీకరణ దశలోనే ఉన్నప్పటికీ, బిజినెస్ పరంగా అప్పుడే చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఈ సినిమా తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులకు సంబంధించి నిర్మాతలు ఏకంగా రూ.70 కోట్లు కోట్ చేస్తున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. చిరంజీవి స్టార్‌డమ్, బాబీ దర్శకత్వంపై ఉన్న నమ్మకం, సంక్రాంతి సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ స్థాయి ధరను నిర్ణయించినట్లు తెలుస్తోంది. అంతేకాదు, ఈ మొత్తానికి తగ్గకుండా హక్కులను విక్రయించాలని నిర్మాతలు భావిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. మరి ఈ భారీ డీల్‌ను సొంతం చేసుకునే పంపిణీదారు ఎవరో చూడాలి. ఇందులో చిరంజీవి కథిరి కాళిదాస్ పాత్రలో కనిపించనుండగా, అనస్వర రాజన్ ఆయన కుమార్తె అమ్ములుగా నటిస్తోంది. నివేదా పేతురాజ్, అనురాగ్ కశ్యప్, కబీర్ దుహాన్ సింగ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సునీల్, గెటప్ శ్రీను కూడా సందడి చేయనున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. విడుదలకు ఇంకా సమయం ఉండగానే రూ.70కోట్ల బిజినెస్ డిమాండ్ తెరపైకి రావడంతో మెగాస్టార్ సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్ ఎలా ఉండబోతోందనే ఆసక్తి పెరుగుతోంది. మరి నిర్మాతల అంచనాలను 'కాకా' అందుకుంటుందా అన్నది వేచి చూడాలి.

కామెడీ థ్రిల్లర్‌గా

'మాయ లేడి'

వైవిధ్యమైన కథా చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న నటుడు రాకేష్ వర్రె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మాయ లేడీ'. తాజాగా విడుదలైన ఈ సినిమా తెలుగు ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఒకే శరీరంలో ఇద్దరు వ్యక్తులుంటే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని రూపొందించినట్టు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. కామెడీ, సైకలాజికల్ థ్రిల్, అనూహ్య మలుపుల కలయికగా సినిమా ఉండబోతున్నట్లు ట్రైలర్ హింట్ ఇస్తోంది. రాకేష్ వర్రె, మధుమితల నటన, ఆకట్టుకునే విజువల్స్ కథపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ముఖ్యంగా ఒకే శరీరంలో ఇద్దరి వ్యక్తిత్వాల మధ్య జరిగే సంఘర్షణను దర్శకుడు ఎలా తెరపై ఆవిష్కరించారన్నది ఆసక్తికరంగా మారింది. నవంబర్ 13న ప్రేక్షకుల ముందుకు రానున్న 'మాయ లేడీ' పూర్తి స్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గానే కాకుండా సైకలాజికల్ థ్రిల్లర్ అంశాలతోనూ ఆకట్టుకునేలా కనిపిస్తోంది. మరి ట్రైలర్‌తో క్రియేట్ అయిన ఆసక్తిని సినిమా కూడా కొనసాగిస్తుందో లేదో చూడాలి.





రజినీ 'ధర్మన్'లో శ్రీలీల..

సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ధర్మన్'పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది. 'జైలర్-2' తర్వాత రజినీ నటిస్తున్న సినిమాకు యువ దర్శకుడు అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న సినిమాలో టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీలీల కూడా నటిస్తున్నట్లు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల షూటింగ్ సెట్స్ నుంచి బయటకు వచ్చిన కొన్ని లీకులు ఈ వార్తలకు మరింత బలాన్నిచ్చాయి. తాజాగా శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం ఆమె పాత్రను అధికారికంగా ప్రకటిస్తూ అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఈ సందర్భంగా అనిరుధ్ రవిచందర్ అందించిన ఆహ్లాదకరమైన సంగీతంతో ప్రత్యేక ప్రోమోను విడుదల చేశారు. ఇందులో శ్రీలీల ఓ అందమైన పాత్రలో కనిపించనున్నట్లు వెల్లడించారు. రజినీకాంత్ వంటి లెజెండరీ స్టార్‌తో కలిసి నటించే అవకాశం శ్రీలీలకు దక్కడంతో ఈ కాంబినేషన్‌పై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రాశీ ఖన్నా, రామ్ పోతినేని తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రాన్ని యూనివర్సల్ హీరో కమల్ హాసన్ నిర్మిస్తున్నారు. మరి రజినీతో శ్రీలీల స్క్రీన్ షేరింగ్ ఎలా ఉండబోతోందో తెరపై చూడాల్సిందే!